ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్
మా కలం - సామాన్యుడి బలం
CELL : 9440352036
# స్వర్ణసాగరం
WWW.SWARNASAGARAM.COM
PRGI : APTEL/26/A1104
జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ
సంపుటి : 1, సంచిక : 167
పేజీలు : 8
మంగళవారం 1 సెప్టెంబర్ 2026
వెల : 2-00



# భగీరథ ప్రయత్నంతో
# కరవు సీమకు కృష్ణమ్మ

**30 ఏళ్ల కల సాకారం..**
**వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం**

- నల్లమల కొండల్ని చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ పరుగు
- తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు.. 4 లక్షల మందికి తాగునీరు
- జలహారతి అనంతరం కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం
- 2028లో రెండోదశ పూర్తి... మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు
- దోర్నాల వద్ద బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం

మార్కాపురం, స్వర్ణసాగరం

మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. అనంతరం ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరువు నేలను తాకిన కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గ్రావిటీ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె అక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు ప్రవహించాయి. నల్లమల కొండలను చీల్చుకుని వచ్చిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులపై చల్లి ఆనందాన్ని పంచుకున్నారు. రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్విచ్ నొక్కి జలాలను దిగువకు విడుదల చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో అత్యంత భావోద్వేగ సందర్భమన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న తొలి దశను ప్రారంభిస్తున్నానని తెలిపారు. నాడు చేసిన సంకల్పం నేడు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారిందన్నారు. కొండలు అడ్డుగా వచ్చినా - మిగతా3లో





## నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం

- ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు
- ఇండియన్ నేవీలోకి అధికారికంగా చేరిన నిపుణ్ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్
- సముద్ర గర్భంలో క్లిష్టమైన ఆపరేషన్లకు పెరిగిన బలం
- సబ్‌మెరైన్ల రెస్క్యూలోనూ కీలకం
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెరిగిన నేవీ సామర్థ్యం

2



## మలేరియాపై భారత్ భారీ విజయం

- 10 ఏళ్లలో 80 శాతం తగ్గిన కేసులు..
- పదేళ్లలో 80 శాతం తగ్గిన మలేరియా కేసులు
- 80 శాతం తగ్గిన మలేరియా మరణాలు
- 155 నుంచి 33కు తగ్గిన సమస్యాత్మక జిల్లాలు
- 160 జిల్లాల్లో నమోదు కాని స్థానిక కేసులు
- 33 జిల్లాల్లోనే 64 శాతం కేసులు నమోదు



## పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాలి

- ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు
- కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్
- రాష్ట్రంలో పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి
- రాష్ట్రంలో అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలన్న పవన్
- రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యం

3

## రెండేళ్లుగా సిట్ ఏమీ కనుగొనలేదు



- మద్యం అక్రమ రవాణా కేసుపై సుప్రీంకోర్టు
- ఏపీలో మద్యం అక్రమ రవాణా కేసులో సిట్ తీరుపై సుప్రీంకోర్టు అసహనం
- కస్టోడియల్ విచారణ కావాలంటారు, మరోవైపు పోలీసులు ప్రిపేర్ కాలేదంటున్నారన్న న్యాయస్థానం

అమరావతి, స్వర్ణసాగరం

రాష్ట్రంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం అక్రమ రవాణా కేసులో సిట్ తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రెండేళ్లుగా కేసు నడుస్తోందని, ఇంతవరకు ఏం కనుగొనలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందుగా సిట్ తీరును ఎగ్జామిన్ చేసి ఆ తర్వాత హైకోర్టు తీర్పును పరిశీలిస్తామని పేర్కొంది. రాజ్ కెసిరెడ్డి కేసులో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. రాజ్‌కెసిరెడ్డి పోలీస్ కస్టడీపై నిజంగానే సీరియస్‌గా ఉన్నారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ముందస్తు బెయిల్ పెండింగ్‌లో ఉండగా - మిగతా2లో

## దేశంలో మళ్లీ వరుణుడి బీభత్సం



- తెలుగు రాష్ట్రాలకు వర్షాల హెచ్చరిక
- ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు పలు రాష్ట్రాల్లో వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం, చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

2

## రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు




- నిబంధనలు సడలించే యోచనలో కేంద్ర ప్రభుత్వం!
- త్వరలో రక్షణ రంగంలోనూ విదేశీ పెట్టుబడుల ప్రవాహం
- నిబంధనల్ని సడలించే యోచనలో కేంద్రం ఉన్నటు విశ్వసనీయ వర్గాల సమాచారం
- 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 3 లక్షల కోట్లను చేరుకోవడమే లక్ష్యం!

# దేశంలో మళ్లీ వరుణుడి బీభత్సం

దేశవ్యాప్తంగా నైరుతి రుతపవనాలు మరోసారి చురుగ్గా మారాయి. ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ మొదటి వారంలో పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, రుతుపవన ద్రోణి, అరేబియా సముద్రం నుంచి వీస్తున్న తేమతో కూడిన గాలుల ప్రభావంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిసే పరిస్థితులు ఏర్పడ్డాయి. తూర్పు, ఉత్తర భారతంతోపాటు పశ్చిమ కనుమల ప్రాంతాల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది.



### ఉత్తర భారతంలో వర్షాలు

దిల్లీ, హరియాణా, చండీగఢ్?, పంజాబ్, పశ్చిమ ఉత్తర్?ప్రదేశ్ ప్రాంతాల్లో ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 1వ తేదీన అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తర్?ప్రదేశ్?లో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు విస్తారంగా వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ రాజస్థాన్‌లో సెప్టెంబర్ 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హిమాలయ ప్రాంతాల్లో వర్షాలతోపాటు కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా, చమోలీ, రుద్రప్రయాగ్, హరిద్వార్, నైనితాల్ తదితర ప్రాంతాల్లో ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీన వరకు వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం ఉండొచ్చని అధికారులు హెచ్చరించారు. హిమాచల్ ప్రదేశ్?లోని కూడా ఇదే పరిస్థితి కొనసాగనుంది. శిమ్లా సహా పలు ప్రాంతాల్లో సెప్టెంబర్ 3వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్ముకశ్మీర్?లోని రాజౌరీ, బారాముల్లా, కుప్వారా తదితర ప్రాంతాల్లో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. కొండప్రాంతాల్లో వరుసగా వర్షాలు కురిస్తే నేల బలహీనమై కొండచరియలు విరిగిపడే ప్రమాదం పెరుగుతుంది. ఆకస్మిక వరదలు, రహదారుల మూసివేత వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### దక్షిణాదిలో కూడా వర్షాలు

దక్షిణ భారతంలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షాలు కురవనున్నాయి. కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ, ఉత్తర–దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణలోని సెప్టెంబర్ 5వ తేదీన వరకు అక్కడకక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. కేరళ, మహే, లక్షద్వీప్?లో వారమంతా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి.

### మధ్య భారతంలో భారీ వర్షాలు

మధ్య భారతంపై కూడా వర్ష ప్రభావం కొనసాగనుంది. పశ్చిమ మధ్యప్రదేశ్?లో సెప్టెంబర్ 5వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు మధ్యప్రదేశ్?, విదర్భ ప్రాంతాల్లో కూడా వర్షాలు పడొచ్చని ఐఎండీ తెలిపింది. ఛత్తీస్?గఢ్?లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం ఉండటంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మండ్లా, సత్నాలోని చిత్రకూట్? ప్రాంతాల్లో వరద పరిస్థితులు కనిపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### తూర్పు భారత్‌లో వానల జోరు

రానున్న రోజుల్లో భారీ వర్షాలకు తూర్పు భారత్ ప్రధాన కేంద్రంగా మారనుంది. ఒడిశాలో ఆగస్టు 31వ తేదీన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఝార్ఖండ్?లో సెప్టెంబర్ 2వ తేదీ వరకు విస్తారంగా వర్షాలు పడొచ్చు. బిహార్?లో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంగా పరివాహక బంగాల్?లో సెప్టెంబర్ 5వరకు వానలు కొనసాగే ఛాన్స్ ఉంది. సిక్కింలో సెప్టెంబర్ 2 వరకు వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

లిఈశాన్య భారత్?లో కూడా రానున్న రోజుల్లో తడి వాతావరణం కొనసాగనుంది. అరుణాచల్?ప్రదేశ్?, అసోం, మేఘాలయ, నాగాలాండ్?, మణిపుర్?, మిజోరం, త్రిపురలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చు.

### పశ్చిమ భారత్?లో ఇలా!

కొంకణ్, గోవా ప్రాంతాల్లో ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. మధ్య మహారాష్ట్రలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వానలు పడొచ్చు. కొన్ని ప్రాంతాల్లోనూ అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడొచ్చు. అయితే గుజరాత్‌లో వర్షపాతం మాత్రం అసమానంగా ఉంది. రాష్ట్రంలోని 34 జిల్లాల్లో 11 జిల్లాలు దాదాపు 50 నుంచి 51 శాతం వర్షపాతం లోటును ఎదుర్కొంటున్నాయి. ఆగస్టులో గుజరాత్‌కు 96.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నాలుగు రుతుపవన నెలల్లో ఇదే అత్యధికమైనప్పటికీ, ఇటీవలి సంవత్సరాలతో పోలిస్తే ఆగస్టు వర్షపాతం తక్కువగానే ఉంది.

### మత్స్యకారులకు హెచ్చరిక

బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో కొన్ని ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్, శ్రీలంక పరిసరాలు, అండమాన్ సముద్రం, పశ్చిమ బంగాల్? తీర ప్రాంతాల్లో అలలు ఉధృతంగా ఉండొచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు

భారత్‌లో రక్షణ తయారీ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్పుల దిశగా ఆలోచిస్తోంది. రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సడలించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయంపై డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (ఋూ××ు) సంబంధిత పరిశ్రమల భాగస్వాములతో సంప్రదింపులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం చూస్తే రక్షణ రంగంలో 74 శాతం వరకు ఎఫ్‌డీఐని ఆటోమేటిక్ రూట్‌లో అనుమతిస్తున్నారు. అంటే దీని కోసం ఎలాంటి ముందస్తు అనుమతులు అవసరం లేదు. 74 శాతానికి మించి విదేశీ పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం భారత్‌కు అందే అవకాశం ఉన్న సందర్భాల్లో ఈ మార్గం ద్వారా పెట్టుబడులకు అనుమతి ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న విధానాన్ని మరింత సులభతరం చేయాలా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. ఈ అంశంపై వివిధ వర్గాలతో చర్చలు జరుగుతున్నాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. 'కొంత మేర నిబంధనలను సడలించే అంశం కేంద్రం పరిశీలనలో ఉంది.' అని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ప్రస్తుతం రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు హోం మంత్రిత్వ శాఖ నుంచి సెక్యూరిటీ క్లియరెన్స్ ఉండాలి. ఇంకా రక్షణ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు లోబడి ఉండాలి. అయితే రక్షణ రంగానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల పరిమాణం ఇతర కీలక తయారీ రంగాలతో పోలిస్తే ఇంకా తక్కువగానే ఉంది. ఈ




నేపథ్యంలోనే ఎఫ్‌డీఐ నిబంధనల్ని మరింత సులభతరం చేయడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలను భారత్‌కు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### పెరిగిన రక్షణ రంగ బడ్జెట్– ఎగుమతుల్లో ప్రైవేట్ కంపెనీల హవా

2020 ఏప్రిల్ నుంచి 2026 మార్చి మధ్య కాలంలో భారత రక్షణ పరిశ్రమలు 32.39 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలను ఆకర్షించాయి. దేశీయంగా మేక్ ఇన్ ఇండియాలో భాగంగా రక్షణ తయారీని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరుస చర్యలు చేపట్టింది. ముఖ్యంగా బడ్జెట్ కేటాయింపుల్ని భారీగా పెంచింది. 2013–14లో రూ. 2.53 లక్షల కోట్లుగా ఉన్న రక్షణ రంగ బడ్జెట్, 2026–27 నాటికి ఏకంగా రూ. 7.85 లక్షల కోట్లకు చేరుకుంది. దీనికి తగ్గట్లుగానే ఎగుమతులు కూడా రికార్డు స్థాయిలో పెరిగాయి. 2013–14 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల విలువ రూ. 686 కోట్లుగా ఉండగా, ఇది 2025–26 నాటికి రూ. 38,424 కోట్లకు చేరుకోవడం విశేషం. మరోవైపు 2025–26 ఎగుమతుల్లో చూస్తే ప్రైవేట్ రంగ కంపెనీల వాటా 45.16 శాతంగా ఉంది. దీని విలువ రూ. 17,353 కోట్లుగా ఉంది. రక్షణ రంగ ప్రభుత్వ సంస్థల (ఋూఖ) వాటా 54.84 శాతం. దీని విలువ రూ. 21,071 కోట్లు.

### 2029 నాటికి భారీ లక్ష్యాలు– రూ. 50 వేల కోట్ల విలువైన ఎగుమతులు!

రక్షణ ఉత్పత్తుల తయారీ, ఎగుమతులను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించింది. భారతదేశం 2029 నాటికి రక్షణ రంగంలో ఏటా రూ. 3 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని సాధించాలని ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో రూ. 50 వేల కోట్ల విలువైన ఎగుమతులను చేరుకోవడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతోంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు దేశీయ తయారీతో పాటు విదేశీ పెట్టుబడులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా రాబోయే ఎఫ్‌డీఐ సడలింపులు ఈ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఖీణ× నిబంధనల్లో ప్రతిపాదిత సడలింపులు అమల్లోకి వస్తే అంతర్జాతీయ రక్షణ సంస్థలకు భారత్‌లో తయారీ యూనిట్లు, సాంకేతిక భాగస్వామ్యాలు, జాయింట్ వెంచర్లు ఏర్పాటు చేసేందుకు మరింత అవకాశం లభిస్తుంది. దీంతో మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

సెప్టెంబర్ 5న కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనలపై నిషేధం కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీం కోర్టు సోమవారం నిరాకరించింది. అత్యవసరంగా జోక్యం చేసుకోవాలంటూ దాఖలైన పిల్‌పై ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణ ప్రభుత్వం, పోలీసుల బాధ్యత అని పేర్కొంది. ఈ ప్రదర్శన ఏదైనా అవాంఛనీయ ఘటనకు దారితీస్తుందని భావించడానికి ఈ దశలో ఎటువంటి కారణం లేదని అభిప్రాయపడింది. నీట్ నిరసనల సమయంలో పోలీసుల హింస ఆరోపణలను పరిశీలించేందుకు తాము ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి విచారణ కమిటీకి తన పిటిషన్‌ను సమర్పించాలని పిటిషనర్‌కు సూచించింది. విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఇతర విషయాలతో పాటు ఈ పిటిషన్‌ను కూడా సెప్టెంబర్ 10కి వాయిదా వేసింది.

"ఇప్పటికైతే, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ప్రవర్తిస్తారని మేము భావిస్తున్నాం. ప్రస్తుతం ఏదైనా అవాంఛనీయ ఘటన జరుగుతుందని భావించడానికి బలమైన పరిస్థితులు ఏవీ లేవు. శాంతిభద్రతలను కాపాడటం వారి బాధ్యత. ఏది చట్టవిరుద్ధమో, ఏది అనుమతించేదో చెబుతూ శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత అమలు చేసే ఏజెన్సీకి ఉంది. వారు ఆ పరిధిలోనే వ్యవహరిస్తారని మేము ఆశిస్తున్నాం. ఇరుపక్షాలు దేశ చట్టాన్ని గౌరవిస్తాయి. దానికి అనుగుణంగా ప్రవర్తిస్తాయని, పాటిస్తాయని మేము ఆశిస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో పాటు దీనిని కూడా జాబితాలో చేర్చండి. సెప్టెంబర్ 10న విచారణ జరపాలి." అని ధర్మాసనం పేర్కొంది.

రిటైర్డ్ దిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ఇండియా గేట్, సెంట్రల్ విస్టా, సమీప ప్రాంతాలతో సహా భద్రతాపరంగా సున్నితమైన ప్రదేశాల్లో పెద్ద ఎత్తున జన సమీకరణ, ర్యాలీ, ప్రదర్శన కోసం ఇచ్చే ఏ బహిరంగ పిలుపుపైనా, నిర్వాహకులు ముందుగా అవసరమైన అనుమతులు పొందే వరకు చర్యలు తీసుకోరాదని ఆదేశించాలని కోరారు. సెప్టెంబర్ 12–13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ముగిసే వరకు లూటియన్స్ దిల్లీలో ప్రతిపాదిత నిరసనలను నియంత్రించాలని, వాయిదా వేయాలని లేదా తగిన విధంగా మార్చాలంటూ కూడా ఈ పిటిషన్‌లో కోరారు. సదస్సు సమయంలో దిల్లీలో అంతర్జాతీయ ప్రముఖులు, మీడియా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద జూలై 20న జరిగిన నిరసన సందర్భంగా గాయపడిన పోలీసు సిబ్బందికి నష్టపరిహారం చెల్లించాలని, అలాగే బాధ్యుల నుంచి ప్రభుత్వ ఆస్తి నష్టాన్ని తిరిగి రాబట్టాలని కూడా ఈ



పిటిషన్‌లో కోరారు.

"వారి డిమాండ్ ఏమిటి? అది అంత అత్యవసరమా? ఫీ×=లో పేర్లు ఉన్నవారిని అరెస్టు చేయడానికి పోలీసులు ఏమైనా దాడులు చేస్తున్నారా?. లేదు కదా!. కాబట్టి, కాక్రోచ్ జనతా పార్టీ కోరుతున్న విషయాలు వారికి ముఖ్యమైనవి కావచ్చు. కానీ దీ=×జూ సదస్సు ముగిసే వరకు మరో 10 రోజులు వేచి ఉండి, ఆ తర్వాత ప్రభుత్వాన్ని సంప్రదించలేరా? ప్రభుత్వం అనుమతించకపోతే, వారు అత్యవసర విచారణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు కదా." అని పిటిషనర్ కోరారు.

పరీక్షా పత్రం లీక్ వ్యవహారంపై జూలైలో జరిగిన నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకుంటామన్న హామీని కేంద్రం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ సెప్టెంబర్ 5న ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జబీూ ప్రకటించింది. ఈ ఏడాది ప్రారంభంలో చీజుజు రద్దు, తదనంతర రీ–టెస్ట్ పరిణామాల వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలు, అలాగే జూలై నెలలో జరిగిన ఆందోళనల సమయంలో పోలీసుల దుశ్చర్యలకు గురైన వారు ఇందులో పాల్గొననున్నారు. సీజేపీ ర్యాలీ ప్రణాళికలను ప్రకటించినప్పటికీ, ఇండియా గేట్ నుంచి దిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఊరేగింపు కోసం తమకు ఎలాంటి విజ్ఞప్తి అందలేదని నగర పోలీసులు చెప్పారు.

## నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం




భారత నౌకాదళ అమ్ములపొదిలోకి మరో అత్యాధునిక స్వదేశీ అస్త్రం వచ్చి చేరింది. డీప్‌సీ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్ ఐఎన్ఎస్ నిపుణ్ ఇండియన్ నేవీలో జలప్రవేశం చేసింది. విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ సంస్థ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని నిర్మించింది. సముద్ర జలాల్లో సరికొత్త సవాళ్లు ఎదురవుతున్న ప్రస్తుత తరుణంలో ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు చేయగల నిపుణ్ రాకతో ఇండియన్ నేవీ సామర్థ్యం మరింత పటిష్టమైంది. డీప్‌సీ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్–ఋూం ఐఎన్ఎస్ నిపుణ్ ముంబయి నావల్ డాక్‌యార్డులో అధికారికంగా ఇండియన్ నేవీలో కమిషన్ అయింది. నౌకాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ సమక్షంలో ఈ నౌక జల ప్రవేశం చేసింది. భారత నౌకాదళంలో చేరిన ఈ తరహా రెండో డీప్–సీ డైవింగ్ వెస్సెల్ ఇదే కావడం విశేషం. విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ స్వదేశీ ఈ నౌకను నిర్మించింది. 120 మీటర్ల పొడవుతో ఉన్న నిపుణ్ 10,500 టన్నుల బరువు మోసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సముద్రగర్భంలో 300 మీటర్ల లోతువరకు డైవింగ్ ఆపరేషన్లకు ఇది నిరంతర మద్దతు ఇవ్వగలదు. నిపుణ్ కమిషనింగ్‌లో పాల్గొన్న సందర్భంగా భారత నౌకాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్ర గర్భంలో నిపుణ్ 300 మీటర్ల లోతు వరకు డైవింగ్ ఆపరేషన్లకు నిరంతర మద్దతు ఇవ్వగలదని ఆయన వివరించారు. సముద్రజలాల్లో ఎదురయ్యే ముప్పు స్వభావం నిరంతరం మారుతోందని, సరికొత్త రూపాల్లో క్లిష్టమైన సవాళ్లు వచ్చిపడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సంక్షోభాలను ఎదుర్కోవడంలో స్వదేశీ నౌకల చేరిక ఎంతో కీలకమని నేవీ చీఫ్ పేర్కొన్నారు. "మనం ఈ రోజు గణనీయమైన వ్యూహాత్మక మార్పుల కాలంలో జీవిస్తున్నాం. సముద్ర వాతావరణం అంతకంతకూ వివాదాస్పదంగా మారుతోంది. అందులోని ముప్పు అంచనాలు నిరంతరం మారుతూ, కొత్త రకాల సవాళ్లు, సంక్లిష్టతల రూపంలో వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో మన దేశం ఎదుర్కోగల ముప్పుల కచ్చితమైన స్వరూపాన్ని అంచనా వేయడం ఎల్లప్పుడూ సాధ్యం కాకపోవచ్చు. కానీ మనం కచ్చితంగా చేయగలిగేది ఏమిటంటే, మనం ఊహించిన ముప్పులకు సిద్ధంగా ఉండటం. అవి ఎక్కడ, ఎప్పుడు తలెత్తినా వాటిని సమర్థంగా, సకాలంలో ఎదుర్కోవడానికి వీలు కల్పించే విశ్వసనీయమైన సామర్థ్యాన్ని నిర్మించుకోవడం."

ఈ నౌక వెస్ట్రన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో పశ్చిమ తీరంలో మోహరించి ఉంటుందని నేవీ చీఫ్ అడ్మిరల్ స్వామినాథన్ వెల్లడించారు. "పశ్చిమాసియా అల్లకల్లోలంగా ఉండటం, ప్రపంచ సముద్ర మార్గాలు ముప్పునకు గురికావడం, ఈ ప్రాంతంలోని దేశాలు వేగంతో తిరిగి ఆయుధాలు సమకూర్చుకుంటున్న నేపథ్యంలో పశ్చిమ సముద్ర తీరం వెంబడి మనం ఎదుర్కొనే అన్ని సవాళ్లను ఎదుర్కోవడానికి వెస్ట్రన్ నేవల్ కమాండ్ ముందంజలో కొనసాగుతుంది. ముఖ్యంగా జలాంతర్గామిని రక్షించడం అనేది ఒక కీలకమైన రంగం. ఇక్కడ సన్నద్ధతలో జాప్యానికి చాలా తక్కువ ఆస్కారం ఉంటుంది. ఋూ=ఎని ఎక్కించుకుని, నడపగల నిపుణ్ సామర్థ్యం. మనదైనా లేదా భాగస్వామ్య నౌకాదళానికి చెందినదైనా, ప్రమాదంలో ఉన్న జలాంతర్గామికి సహాయం చేసే మన సామర్థ్యాన్ని గణనీయంగా విస్తరిస్తుంది." అని నౌకాదళ అధిపతి అన్నారు. 9,000 టన్నుల బరువు గల ఈ నౌక, శాచురేషన్‌తో సహా ప్రత్యేక సామర్థ్యాలతో కూడి ఉంది. ఐఎన్ఎస్ నిపుణ్‌లో సముద్రపు అడుగుభాగంలో పనిచేసే డైవర్ల కోసం అత్యాధునిక డైవింగ్ సిస్టమ్స్, నావిగేషన్, ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలతోపాటు వైద్య సహాయ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ప్రమాదంలో చిక్కుకున్న జలాంతర్గాములను అత్యంత వేగంగా కాపాడే రాపిడ్ రెస్క్యూ సామర్థ్యం దీని సొంతం. విపత్తు సహాయక చర్యల్లోనూ ఇది కీలక పాత్ర పోషిస్తుంది. నిపుణ్ రాకతో హిందూ మహాసముద్ర ప్రాంతం–×ూ=లో భారత నేవీ ఆపరేషనల్ సామర్థ్యం మరింత పటిష్టమైంది.

## మలేరియాపై భారత్ భారీ విజయం



మలేరియాపై పోరాటంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. 2015 నుంచి 2025 మధ్య మలేరియా కేసులు, మరణాలు దాదాపు 80 శాతం తగ్గాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించిన గణాంకాల్లో ఈ విషయం స్పష్టమైంది. ఇదే సమయంలో మలేరియా తీవ్రత ఎక్కువగా ఉన్న జిల్లాల సంఖ్య 155 నుంచి 33కు తగ్గింది. 2022 నుంచి 2025 మధ్య 160 జిల్లాల్లో ఒక్క స్థానిక మలేరియా కేసు కూడా నమోదు కాలేదు. మలేరియాను 2030 నాటికి దేశంలో నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రం చర్యలు ముమ్మరం చేస్తోంది. అయితే దేశంలో మలేరియా పూర్తిగా కనుమరుగైపోలేదు. ప్రస్తుతం మిగిలిన కేసుల్లో ఎక్కువ భాగం కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయి. 2025లో మలేరియా కేసుల్లో 64 శాతం, మరణాల్లో 54 శాతం 33 జిల్లాల్లోనే నమోదయ్యాయి. మలేరియా తగ్గుదలకు అనేక కారణాలు ఉన్నాయి. మెరుగైన నిఘా వ్యవస్థ, త్వరగా వ్యాధి నిర్ధారణ, సకాలంలో చికిత్స, దోమల నియంత్రణ చర్యలు కీలకంగా పనిచేశాయి. దోమతెరలు, ఇళ్లలో క్రిమిసంహారక మందుల పిచికారీ వంటి చర్యలను విస్తృతంగా చేపట్టారు. అధిక వ్యాప్తి ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అయితే మారుమూల అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ ఇప్పటికీ సవాలుగానే ఉంది. ఒడిశా, ఈశాన్య రాష్ట్రాలు, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వంటి ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. మలేరియా నిర్మూలనలో 'టెస్ట్, ట్రీట్, ట్రాక్' విధానానికి కేంద్రం ప్రాధాన్యం ఇస్తోంది. జ్వరం వచ్చిన ప్రతిసారీ మలేరియా పరీక్ష చేయడం, వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించడం కీలకం. కేసులు తగ్గుతున్న కొద్దీ నిఘా మరింత కచ్చితంగా ఉండాలని కేంద్రం సూచిస్తోంది. 2015లో సుమారు 11.7 లక్షలుగా ఉన్న మలేరియా కేసులు 2022 నాటికి 1.8 లక్షలకు తగ్గాయి. తాజాగా 33 జిల్లాల్లోనే సమస్య అధికంగా ఉండటం భారత్ సాధించిన పురోగతిని చూపిస్తోంది. అయితే ఈ ప్రాంతాల్లో వ్యాప్తిని అడ్డుకోవడంతో పాటు కేసులు మళ్లీ పెరగకుండా నిరంతర చర్యలు అవసరం. 2030 మలేరియా నిర్మూలన లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇదే కీలకం.

# భగీరథ ప్రయత్నంతో కరవు సీమకు కృష్ణమ్మ

-మొదటిపేజీ తరువాయి

వాటిని చీల్చుకుని కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చామని, వెలిగొండ బంగారు కొండగా మారి ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు పాదాభివందనం చేస్తున్నానని సీఎం అన్నారు. ప్రాజెక్టు లబ్ధిదారులు ఎంత సంతోషంగా ఉంటారో నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించామని, అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించామని చెప్పారు. రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి తొలి దశను పూర్తి చేశామని, 18.8 కిలోమీటర్ల జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తయ్యాయని తెలిపారు. తొలి దశలో నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలించి 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, నాలుగు లక్షల మందికి తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరులో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ సమస్య గత చరిత్రగా మిగిలిపోతుందని అన్నారు. 2019 నుంచి 2024 వరకు వెలిగొండ ప్రాజెక్టు పనులు మందగించాయని చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వం పనులు పూర్తికాకముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు ప్రకటించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే సమస్యలను పరిష్కరించి పెండింగ్ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను విడుదల



చేశామని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు రెండో దశ పూర్తి చేయడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని, 2028 నాటికి ఫేజ్-2ను పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. అదే ఏడాది జరిగే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలోనూ వైభవంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ విధానమని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని పేర్కొన్నారు. తెలుగు సంప్రదాయ పంచెకట్టుతో కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు కృష్ణా జలాలకు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో కృష్ణా జలాలకు ఘన స్వాగతం పలికారు. బహిరంగ సభా వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంపుపై కండువా తిప్పుతూ రైతులకు, ప్రజలకు అభివాదం చేశారు. దివంగత పూలసుబ్బయ్య కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి. నారాయణ, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారధి, అనగాని సత్యప్రసాద్, గుమ్మిడి సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే బస్సు...

స్వర్ణసాగరం విజయవాడ

ప్రయాణికుల కోసం ఏపీఎస్ఆర్టీసీ మరో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టనుంది. ఇంటి వద్దే పికప్ సౌకర్యం కల్పించే ఆలోచన చేస్తోంది. పదిమందికిపైగా బల్క్ బుకింగ్ చేసుకుంటే వారి ఇంటి వద్దకే బస్సును పంపించే ఆలోచన చేస్తోంది. అయితే దూరప్రాంతాలకు వెళ్లే హైయ్యెండ్ బస్సు సర్వీసులలోనే ఈ విధానం అమలు చేయనున్నారు. అది కూడా విజయవాడ నగర పరిధిలో మాత్రమే ఈ విధానం అమలు చేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూ వస్తోంది. ప్రయాణికుల ఆదరణ చూరగొనేందుకు కొత్త ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ రీజియన్ ఆర్టీసీ అధికారులు ఓ సరికొత్త విధానాన్ని అనుసరించనున్నారు. ప్రయాణికుల ఇంటి వద్దకే బస్సు పికప్ సదుపాయాన్ని కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. అయితే ఇవి కేవలం కొన్ని బస్సులకే అమలు చేయనున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ అగ్రశ్రేణి బస్సులలో పదిమందికి పైగా ప్రయాణికులు తమ టికెట్లను బల్క్‌గా బుక్ చేసుకుంటే.. ఆర్టీసీ అధికారులు ఇంటి వద్దకే పికప్ కోసం బస్సును పంపించే ఆలోచన చేస్తున్నారు.మరోవైపు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన సూపర్ లగ్జరీ, ఏసీ, స్లీపర్ వంటి బస్సులు దూరప్రాంతాలకు సేవలు అందిస్తుంటాయి. ఈ బస్సులలో ప్రయాణించేందుకు మనమంతా ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటాయి. అందులో నిర్దేశించిన సమయానికి బస్టాండ్ వద్దకు చేరుకుంటూ ఉంటాం. అయితే లగేజీ ఎక్కువగా ఉన్న సమయంలో బస్సులు ఆగే చోటకు చేరుకోవడం ఒక్కొక్కసారి ఇబ్బందిగా మారుతూ ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు ఈ ఇంటి వద్దే బస్ పికప్ ఆలోచన చేస్తున్నారు. ప్రయాణికులు బల్క్‌గా టికెట్లు బుక్ చేసుకున్న సమయంలో.. వారిని ఇంటి వద్ద నుంచే పికప్ చేసుకునే సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.అయితే రాష్ట్రవ్యాప్తంగా కాకుండా తొలుత ప్రయోగాత్మకంగా విజయవాడ నగర పరిధిలోనే ఈ ఇంటి వద్దే పికప్ విధానాన్ని అమలు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా హైయ్యెండ్ శ్రేణిలో ఉన్న అన్ని ఏపీఎస్ఆర్టీసీ బస్సులను ప్రయాణికుల ఇళ్ల వద్దకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎవరైతే పదికి పైగా బల్క్‌గా టికెట్లు బుక్ చేసుకుంటారో ఆ ప్రయాణికులు.. తమ బుకింగ్ సమాచారాన్ని ముందుగా ఆర్టీసీ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఈ విధానాన్ని అమలు చేసేందుకు గానూ త్వరలోనే కొత్త వ్యవస్థను అమల్లోకి తెచ్చేందుకు విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు త్వరలోనే పూర్తిగా వెల్లడికానున్నాయి

## మూడు మేయర్ సీట్లపై కమలం పార్టీకి పట్టు

స్వర్ణసాగరం విశాఖపట్టణం

ఇటు టీడీపీ. ఇటు జనసేన. కూటమిలోని ఈ రెండు పార్టీలు.. స్థానిక ఎన్నికలపై ఎవరి లెక్కల్లో వారు బిజీగా ఉన్నారు. బీజేపీ కూడా సైలెంట్‌గా ఉంటూనే పకడ్బందీ ప్లానింగ్స్ చేస్తోందట. కార్పొరేషన్ ఎన్నికల్లో డైరెక్ట్ ఫైట్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యూహాలకు పదును పెడుతోందట కమలం పార్టీ. విశాఖ మేయర్ పీఠంపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఏపీ నగర పాలక సంస్థల్లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అతిపెద్దది. 125 డివిజన్ల డీలిమిటేషన్ ప్రాసెస్ కూడా జరగబోతోంది. విశాఖ జిల్లాతో పాటు అనకాపల్లి జిల్లాలో విస్తరించి ఉంది. అందుకే ఇక్కడ మేయర్ పీఠం అంటే దాదాపు క్యాబినెట్ మంత్రితో సమానం అన్నట్లుగా భావిస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ వార్తలుఏడాదికి ఐదారు వేల కోట్ల బడ్జెట్ ఉండే గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం అంటే చాలా పెద్ద పదవి అనే చెప్పొచ్చు. ప్రత్యక్ష ఎన్నికలు జరగబోతుండటంతో తమ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దించాలని మూడు పార్టీలు ఆశిస్తున్నాయి. బీజేపీ ఈ మేయర్ పీఠాన్ని తమకు విడిచి పెట్టాలని కోరాలని డిసైడ్ అయిందట.1979లో కాంగ్రెస్ పార్టీతో పోటీపడి మరీ ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని సొంతం చేసుకుంది బీజేపీ. అప్పుడు జనసంఘ్ రూపంలో ఉన్న బీజేపీ.. తొలిసారి విశాఖ మేయర్ అభ్యర్థిని గెలిపించుకొని హిస్టరీ క్రియేట్ చేసింది. ఇప్పటికీ విశాఖ నగరంలో బీజేపీకి మంచి పట్టు ఉన్నట్లు చెబుతుంటారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటు బీజేపీకి ఇస్తారని ప్రచారం నడిచింది. కాని పొత్తుల్లో భాగంగా పక్కనున్న అనకాపల్లి స్థానం బీజేపీకి దక్కగా.. అక్కడి నుంచి కమలం పార్టీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ గెలిచారు. విశాఖ గ్రేటర్ పరిధి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా కొంత విస్తరించి ఉంటుంది. దీంతో తమకు గ్రేటర్ పీఠం ఇస్తే ఈజీగా గెలుచుకోవచ్చనే అంచనాల్లో ఉందట కమలం పార్టీ. సేమ్‌టైమ్ గత ఎన్నికల్లో తమకు విశాఖ ఎంపీ సీటు ఇవ్వకపోవడంతో.. ఇప్పుడు మేయర్ పీఠం అయినా వదిలేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు బీజేపీ నేతలు.విశాఖ మేయర్ సీటుతో పాటు.. విజయవాడ, తిరుపతి నగర పాలక సంస్థలపై కూడా బీజేపీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ పరిధిలో బీజేపీకి ఓ ఎమ్మెల్యే, మరో ఎంపీ ఉన్నారు. 2014లో కూడా విశాఖ ఎంపీ సీటును బీజేపీ గెలిచింది.

## రెండేళ్లుగా సిట్ ఏమీ కనుగొనలేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రొడక్షన్ వారెంట్ అడిగారని, అప్పటికే కస్టడీలో ఉన్న వ్యక్తి పారిపోయే అవకాశమే లేదని స్పష్టం చేసింది. కస్టోడియల్ ఇంటరాగేషన్ కోరితే జడ్జి మీకు ప్రొడక్షన్ వారెంట్ ఇచ్చారు కదా అని న్యాయస్థానం అడిగింది. పోలీసు కస్టడీకి ప్రిఫేర్ కాలేదని, కానీ జ్యుడిషియల్ కస్టడీ ఇవ్వమంటున్నారని ఇదేం ప్రవర్తన అని ప్రశ్నించింది. ప్రొడక్షన్ వారెంట్ అరెస్ట్ వారెంట్‌తో సమానమని వ్యాఖ్యానించింది.
మరోవైపు ఏపీ మద్యం రవాణా కేసులో రాజ్ కెసిరెడ్డి, డి. వాసుదేవరెడ్డిలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణ ప్రక్రియలో నిబంధనలను సరిగ్గా పాటించలేదనే కారణంతో హైకోర్టు ఆదేశాలను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీంతో తదుపరి విచారణను సీజేఐ ధర్మాసనం వాయిదా వేసింది.
మరోవైపు మద్యం కుంభకోణం కేసు నిందితుడు ఈశ్వర్ కిరణ్?కుమార్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. బెయిల్ ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గతంలో ఈశ్వర్ సిట్ ముందు లొంగిపోయారు. ఆ తర్వాత తనకు బెయిల్ ఇవ్వాలంటూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే ట్రయల్ కోర్టులోనే బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలన్న సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఈశ్వర్ కిరణ్?కుమార్ రెడ్డికి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.
అసలేం జరిగిదంటే : లిక్కర్ స్కాంలో రూ.వేల కోట్లు కొల్లగొట్టిన వైఎస్సార్సీపీ ముఠా అందులోనే కాకుండా మద్యం రవాణా కాంట్రాక్టులోనూ దోపిడీకి తెగబడింది. బెవరేజెస్ కార్పొరేషన్ డిపోల నుంచి దుకాణాలకు మద్యం సరఫరా చేసే రవాణా కాంట్రాక్టు ఖరారు చేసే అధికారాలను జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల నుంచి తప్పించి రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ ఎంపిక చేసేలా నిబంధనలు మార్చేసింది. ఆ కాంట్రాక్టును నొయిడా కేంద్రంగా పనిచేసే తమ ముసుగు సంస్థ సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌కు కట్టబెట్టింది. ఒక్కో మద్యం కేసుకు కిలోమీటరుకు రూ.13 చొప్పున చెల్లించే రవాణా ఛార్జీలను రూ.35కు పెంచేసి దోచుకున్నారు. ఈ మొత్తం రూ.200-400 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా గుర్తించిన సిట్ ఈ కుంభకోణంపై ఫిబ్రవరిలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది.

## పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాలి



ఏపీ ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖల మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. 2026 గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్, వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఆయన చెప్పారు. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని పవన్ కల్యాణ్ వివరించారు. తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద ఏపీ వ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## ఆదర్శ ప్రజా నాయకుడు బొల్లా బాబు ప్రసాద్

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

వత్సవాయి, స్వర్ణసాగరం



మండల పరిధిలోని తాళ్లూరు గ్రామంలో సుదీర్ఘకాలం ప్రజాప్రతినిధిగా సేవలందించిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ బొల్లా బాబు ప్రసాద్ ప్రతి నాయకుడికి ఆదర్శప్రాయుడని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఇటీవల మృతిచెందిన బొల్లా బాబు ప్రసాద్ జ్ఞాపకార్థం గ్రామస్తుల కోరిక మేరకు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని సోమవారం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బొద్దులూరి రామారావుతో కలిసి ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ, బొల్లా బాబు ప్రసాద్ స్థానిక సంస్థల్లో సుదీర్ఘకాలం ప్రజల అభిమానంతో పనిచేస్తూ రెండుసార్లు సర్పంచ్‌గా, రెండుసార్లు ఎంపిటీసీగా సేవలందించారని గుర్తుచేశారు. గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తిగా ఆయన మంచి పేరు సంపాదించారని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలనే లక్ష్యంతో బాబు ప్రసాద్ పనిచేశారని తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల పట్ల సేవాభావం ఆయనను ప్రత్యేక వ్యక్తిగా నిలిపాయని అన్నారు. బాబు ప్రసాద్ మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తాళ్లూరు, పరిసర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని, పారిశ్రామికాభివృద్ధి దిశగా ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట రూరల్ పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, బొల్లా వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జుట్టుతో పాటు ఆత్మవిశ్వాసాన్నీ పెంచే హెయిర్ రిస్టోరేషన్

విశాఖపట్నం స్వర్ణసాగరం



హెయిర్ రిస్టోరేషన్ ద్వారా పెరిగేది కేవలం జుట్టు మాత్రమే కాదని, వ్యక్తిలో ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని యుజెనిక్స్ హెయిర్ సైన్సెస్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రదీప్ సేథీ, డాక్టర్ ఆరికా బన్సల్ తెలిపారు. గత 15 ఏళ్లలో 20 వేలకుపైగా చికిత్సల ద్వారా సహజసిద్ధమైన రూపాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందించామని పేర్కొన్నారు. హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్‌లో ప్రతి ఫాలిక్యులర్ గ్రాఫ్ట్ జీవశక్తిని కాపాడటం అత్యంత కీలకమని, గ్రాఫ్ట్‌లను వెలికితీయడం, అమర్చడం సమాంతరంగా జరిగే డైరెక్ట్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ విధానాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ పద్ధతిలో గ్రాఫ్ట్ శరీరానికి వెలుపల ఉండే సమయం 30 నిమిషాల్లోపే పరిమితమవుతుందని పేర్కొన్నారు. సహజమైన హెయిర్‌లైన్ కోసం జుట్టు పెరిగే దిశ, ముఖ కవళికలు, వయస్సు, జుట్టు స్వభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని, సాంకేతికంగా విజయవంతమైన చికిత్సతో పాటు సహజత్వం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ప్రస్తుతం హెయిర్ రిస్టోరేషన్‌ను కేవలం అందం కోసమే కాకుండా, స్వీయ విశ్వాసం, వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకునే ప్రక్రియగా ప్రజలు చూస్తున్నారని తెలిపారు. సైన్స్ ఆధారిత, పేషెంట్ కేంద్రిత విధానాలతో సహజసిద్ధమైన ఫలితాలను అందించడమే తమ లక్ష్యమని డాక్టర్లు పేర్కొన్నారు.

## వైభవంగా సంకటహర గణపతి వ్రతం

### స్వర్ణ రథంపై భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు



కాణిపాకం, స్వర్ణసాగరం ఆగస్టు 31 : కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు సోమవారం సంకటహర చతుర్థి సందర్భంగా వైభవంగా శ్రీ స్వామివారి సంకటహర గణపతి వ్రతం ఉదయం మరియు సాయంత్రం 4 బ్యాచుల్లో ఈ వ్రతంని నిర్వహించడం జరిగింది, సాయం త్రం స్వామివారు స్వర్ణ రథంపై మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు, భక్తులు హారతులు పడుతూ కొబ్బరికాయలు కొట్టి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు, రవి, అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.

## వాకాడు గిరిజన కాలనీలో పౌరహక్కుల దినోత్సవం

స్వర్ణసాగరం వాకాడు




తిరుపతి జిల్లా వాకాడ మండలం కేంద్రంలోని గిరిజన కాలనీ నందు తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇగ్బాల్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు,వాటి ప్రాధాన్యత పై అవగాహన కలిగివుండాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలపై అవగాహనా చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులు అధికారులకు కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ కుమార్, వి ఆర్ ఒ నెల్సన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కాటంరెడ్డి రామలింగా రెడ్డి, సచివాలయ సిబ్బంది ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓజిలిలో గ్రీవెన్స్ వేదికకే గ్రహణం!

**ఓజిలిలో భూ సమస్యలతో వచ్చిన రైతులకు నిరీక్షణే మిగిలింది**

**తహసీల్దార్ కోసం చెట్ల కింద పడిగాపులు.. సర్వే, డేటా ఎంట్రీ సిబ్బంది జాడేదీ?**

**ఉదయం వచ్చిన రైతులు.. మధ్యాహ్నం వరకు అధికారుల కోసం ఎదురుచూపులు**

ఓజిలి,(స్వర్ణ-సాగరం)ఆగస్టు 31:

ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం కావాలి.. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. సమస్యలను సత్వరమే పరిష్కరించాలి అనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీన్స్ సెల్ )ను అమలు చేస్తోంది. తిరుపతి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లోనూ సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ ను కలెక్టరేట్ గ్రీవెన్స్ డేగా పేర్కొంది.అయితే ఓజిలి మండలంలో సోమవారం జరిగిన పరిస్థితి మాత్రం ఈ లక్ష్యాలకు భిన్నంగా కనిపించింది. భూ సమస్యలతో అధికారులను కలసి తమ గోడు వెళ్లబోసుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు, ప్రజలకు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరీక్షణ తప్ప మరో మార్గం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**తహసీల్దార్ కోసం గంటల తరబడి నిరీక్షణ...** సోమవారం ఉదయం నుంచే పలువురు రైతులు, ప్రజలు ఓజిలి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యంగా భూ సమస్యలకు సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులతో వచ్చిన వారు సంబంధిత అధికారులను కలసి తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశించారు. అయితే తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక కార్యాలయం ప్రాంగణంలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు.ఎండ వేడిమి మధ్య కార్యాలయంలో సరైన వసతి లేకపోవడంతో కొందరు చెట్ల కింద, కార్యాలయ గోడల పక్కన కూర్చుని అధికారుల కోసం ఎదురుచూసిన దృశ్యం ప్రజల పరిస్థితికి అద్దం పడుతోంది.

**అధికారి ఎక్కడున్నారో చెప్పేవారే లేరా?...**తహసీల్దార్ ఎక్కడ ఉన్నారని రైతులు, ప్రజలు సిబ్బందిని ప్రశ్నించినప్పటికీ స్పష్టమైన సమాచారం అందలేదని వారు వాపోతున్నారు. స్థానిక నాయకులు ఆరా తీసినప్పుడు తహసీల్దార్ జిల్లా కలెక్టరేట్‌లో ఉన్నారని రెవెన్యూ సిబ్బంది తెలిపినట్లు సమాచారం.ఒకవేళ తహసీల్దార్ అధికారిక విధుల్లో భాగంగా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చినా, మండలంలో గ్రీవెన్స్ నిర్వహణ ఎలా కొనసాగుతుంది? ప్రజల అర్జీలను ఎవరు స్వీకరిస్తారు? అనే దానిపై ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**తహసీల్దార్ లేకపోతే..ప్రత్యామ్నాయ అధికారి ఎందుకు లేరు?...**తహసీల్దార్ అందుబా టులో లేకపోతే డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లేదా ఇతర బాధ్యత కలిగిన అధికారి ద్వారా అయినా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేలా ఏర్పాట్లు చేయాల్సి ఉందని రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.అంతేకాదు, భూ సమస్యల పరిష్కారానికి కీలకమైన సర్వే అధికారులు కూడా అందుబాటులో లేరని, డేటా ఎంట్రీ ఆపరేటర్ కూడా లేకపోయారని రైతులు చెబుతున్నారు. దీంతో తమ సమస్యలను నమోదు చేయించుకోవడం, సంబంధిత రికార్డులు పరిశీలించుకోవడం, తదుపరి చర్యలపై సమాచారం పొందడం కూడా సాధ్యపడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**సర్వే సిబ్బంది లేరు.. డేటా ఎంట్రీ ఆపరేటర్ లేరు.. మరి సమస్యలు ఎలా పరిష్కారం?**

ఓజిలి మండలంలో భూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. అలాంటి సమస్యలతో వచ్చే ప్రజలకు సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, దరఖాస్తులను నమోదు చేసే సిబ్బంది అందుబాటులో లేకపోతే గ్రీవెన్స్ వేదిక ఉద్దేశమేంటన్న ప్రశ్న తలెత్తుతోంది.ప్రభుత్వం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని సంబంధిత అధికారులకు పంపి, పరిష్కార ప్రక్రియను పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేసింది. నిర్దిష్ట కాలపరిమితిలో సమస్య పరిష్కారం కాకపోతే పైస్థాయి అధికారికి పంపే విధానం కూడా ఉంది. అలాంటి వ్యవస్థ క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కాకపోతే ప్రజలు జిల్లా కేంద్రాల వరకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు అంటున్నారు.








**మండలంలో పరిష్కారం కాక.. కలెక్టరేట్ గడప తొక్కాల్సిందేనా?...**"మండల స్థాయిలోనే మా సమస్యలను పరిష్కరిస్తే మేమెందుకు సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లాలి?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు.భూమికి సంబంధించిన చిన్న సమస్య కోసం కూడా పలు దఫాలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల సమయం, డబ్బు వృథా అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కరించాల్సిన వ్యవస్థే వారిని పైస్థాయి కార్యాలయాల వైపు నెట్టేస్తే..ప్రభుత్వ గ్రీవెన్స్ వ్యవస్థ లక్ష్యం ఎలా నెరవేరుతుందన్నది అధికారులే ఆలోచించాల్సిన అంశం.

**సమయపాలనపై కూడా రైతుల తీవ్ర అసంతృప్తి...**రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడంలేదని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు. సంబంధిత వీఆర్వోలను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన ఉండటం లేదని వారు చెబుతున్నారు. తమ భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నప్పటికీ ప్రతి దశలో జాప్యం ఎదురవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది ప్రజలు తమ పనుల కోసం ముడుపులు చెల్లించాల్సి వస్తోందంటూ ఆరోపణలు చేస్తున్నప్పటికీ, ఈ ఆరోపణలు వాస్తవమా కాదా అన్నది సంబంధిత ఉన్నతాధికారులు సమగ్రంగా విచారించి తేల్చాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నిరాధారమైతే వాస్తవ పరిస్థితిని ప్రజలకు స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**ఇది ఒక్కరోజు సమస్యేనా? ఉన్నతాధికారులు ఆరా తీయాలి,,,**ఓజిలి మండలంలో గ్రీవెన్స్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం ఇదే మొదటిసారి కాదని,గత కొంత కాలంగా ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? గ్రీవెన్స్ రోజున సంబంధిత అధికారులు, సిబ్బంది ఎవరు విధుల్లో ఉన్నారు? ఎన్ని అర్జీలు స్వీకరించారు? ఎన్ని సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి? సర్వే సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎందుకు అందుబాటులో లేరు? తహసీల్దార్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయలేదు? వంటి అంశాలపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**కలెక్టర్ దృష్టి సారించాలి.. ఎమ్మెల్యే స్పందించాలి...** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ వేదిక వద్ద ప్రజలే అధికారుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తే అది వ్యవస్థ పనితీరుపై ఆలోచించాల్సిన పరిస్థితిని సూచిస్తోంది.కాబట్టి తిరుపతి జిల్లా కలెక్టర్ ఓజిలి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహణపై సమగ్ర నివేదిక తెప్పించుకుని వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని రైతులు కోరుతున్నారు.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కూడా మండల స్థాయి రెవెన్యూ అధికారుల పనితీరుపై దృష్టి సారించి, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రీవెన్స్ అంటే కేవలం అర్జీ తీసుకోవడం కాదు.. ప్రజల బాధను వినడం, సమస్యకు దారి చూపడం, పరిష్కారం దిశగా నడిపించడం.సుదూర ప్రాంతాల నుంచి భూ సమస్యలతో వచ్చిన రైతులు చెట్ల కింద కూర్చుని అధికారుల కోసం పడిగాపులు కాసే పరిస్థితి ఇకపై పునరావృతం కాకుండా, ఓజిలి మండలంలో ప్రతి గ్రీవెన్స్ రోజున సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది, డేటా ఎంట్రీ సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం స్పష్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల కోసం ఏర్పాటు చేసిన వేదిక.. ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే దానికి అసలైన అర్థం.

RNI : APTEL/26/A2367
OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వర్ణసాగరం
తిరుపతి
తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణం

**ఆలయ నిర్మాణం ఎన్నో ఏళ్ల కల**

**ధర్మకర్త మల్లికార్జున గుప్తా**



స్వర్ణ సాగరం పూతలపట్టు ఆగస్టు 31

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి నూతన ఆలయ నిర్మాణానికి పూతలపట్టు బజారు వీధి యందు భూమి పూజ. ఆలయ భూమి పూజ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మల్లికార్జున గుప్తా, మునిరాజు గుప్తా, సుధాకర్ గుప్తా, శేఖర్ నాథ్ గుప్తా, శంకర్ గుప్తా, ప్రవీణ్ గుప్తా, శేఖర్ గుప్తా. ఈశ్వర గుప్తా, రాజా గుప్తా, మెడికల్ గిరి గుప్తా, చిట్టి గుప్తా, సూర్య గుప్తా, శీనా గుప్తా, కన్నా గుప్తా, పవన్ గుప్తా, యశ్వంత్ గుప్తా, సుకుమార్ గుప్త,శేఖర్ మరియు ఆర్యవైశ్య మహిళా భక్తులు పాల్గొన్నారు.

## పీజీ ఆర్ఎస్ వినతులను వేగంగా పరిష్కరించండి



స్వర్ణ సాగరం చిత్తూరు ఆగస్టు 31

పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతి పత్రాలు సేకరించారు. ప్రజలు వివిధ అంశాలపై అందించిన వినతులను పరిశీలించి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రతివారం అందుతున్న వినతుల పరిష్కారంపై నివేదిక సమర్పించాలన్నారు. ఇంజనీరింగ్ -8, టౌన్ ప్లానింగ్ -1, రెవెన్యూ -1, పెన్షన్ -1 చొప్పున మొత్తం 11 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్, ఏసీపీ నాగేంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ మేకపాటి వైసిపి రాష్ట్ర పీఏసీ సభ్యులు ప్రసన్న





నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 31

ఇందుకూరుపేట మండలం పున్నూరుగ్రామానికి చెందిన మృధుస్వభావి వైకాపా సీనియర్ నాయకులు APLDAచైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ సుజాతలకుమారుడు యశ్వంత్ రాఘవేంద్ర నవ్య తేజశ్రీ వివాహ మహోత్సవం నెల్లూరు ధనలక్ష్మిపురంలోని KGkకళ్యాణ మండపంలో సోమ వారంనిర్వహించారు.ఈ వివాహ వేడుకలలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపిమాజీ మంత్రి రాష్ట్ర Pacసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిరాష్ట్ర జజుజసభ్యులు పేర్నేటిశ్యాం ప్రసాద్ రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సతీమణి గీతారెడ్డి రాష్ట్ర వైసిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు

## మ్యాన్ మజ్దూర్ కోడి నాగయ్యకు ఘన వీడ్కోలు

స్వర్ణ సాగరం పొదలకూరు ఆగస్టు31



కనుపూరు కెనాల్ సబ్ డివిజన్ పరిధిలోని ఆమంచర్ల, మహమ్మదాపురం గ్రామాల్లో 34 ఏళ్లుగా మ్యాన్ మజూర్‌గా సేవలంది ంచిన కోడి నాగయ్య సోమ వారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా వెంకటాచలం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు, వర్క్‌చార్జ్ ఉద్యోగులు ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.కెనాల్ నిర్వహణలో నాగయ్య అందించిన సేవలను అధికారులు ఈ సందర్భంగా కొనియాడారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేశారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డీఈ ఆమంచర్ల శంకర్‌నారాయణ, పొదలకూరు డీఏ రవికుమార్, ఏఈ పెంచలరావు, నాగజ్యోతి వర్క్‌చార్జ్ ఉద్యోగులు గంగవరపు వేణుగోపాల్, తిరుపతయ్య, సునీల్, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ గావించిన బాలూ సార్‌కు ఘన సన్మానం

స్వర్ణ సాగరంపొదలకూరుఆగస్టు31



పొదలకూరు మండలం వావింటపర్తి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన నలగండ్ల సుబ్రహ్మణ్యం (బాలూ సార్) ను సోమవారం అదే పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి, గ్రామీణ విద్యకు ఆయన అందించిన సేవలను పలువురు కొనియాడారు. సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయుడిగా తన ఉద్యోగ ప్రస్థానంలో అనేక మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తుకు బాటలు వేశారని, పాఠ్య బోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడిక పెంపొందించేందుకు కృషి చేశారని ఈ సందర్భంగా పలువురు గుర్తుచేశారు.వావింటపర్తి ప్రాథమిక పాఠశాలలో ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, స్నేహితులు, బంధువులు భావోద్వేగానికి గురయ్యారు. గురువుగా ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా పొదలకూరు ఎంఈఓ-1 పి. రమేష్ తో పాటు పలువురు అభిమానులు, గ్రామస్తులు బాలూ సార్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి పదవీ విరమణ అనంతరం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం మాత్రమే కాదని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే మహత్తర బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందిన బాలూ సార్ సేవలు అభినందనీయమన్నారు.ఆయన బోధించిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగడం ఉపాధ్యాయుడిగా ఆయనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు.పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఆద్యంతం ఆత్మీయంగా, భావోద్వేగంగా సాగింది. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు, బంధువులు, స్నేహితులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలూ సార్‌కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సోమిరెడ్డి శృతి రెడ్డి జన్మదిన వేడుకలు

స్వర్ణ సాగరంపొదలకూరుఆగస్టు31









సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను సోమవారం పొదలకూరులోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కేక్ కట్ చేసి విద్యార్థినులకు పంపిణీ చేశారు. అనంతరం కేకులు, బిస్కె ట్లు అందజేశారు. విద్యార్థినులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్‌బాబు, వెంపులూరు.అరుణ మాట్లాడుతూ.. గతంలో ఎస్సీ బాలికల వసతి గృహంలో ప్రహరీగోడ, కిటికీలు, తలుపులు, బాత్రూంలు తదితర వసతులు సక్రమంగా లేక విద్యార్థినులు ఇబ్బందులు పడేవారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వసతి గృహంలో నూతన ప్రహరీగోడ నిర్మించడంతో పాటు సోలార్ లైట్లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామని చెప్పారు. బాత్రూంలను కూడా మెరుగుపరిచి విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించామని గుర్తుచేశారు.విద్యార్థినులు శృతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు పట్టణ అధ్యక్షుడు బొద్దులూరి మల్లికార్జున్‌నాయుడు, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ వెంపులూరు అరుణ, బక్కయ్యనాయుడు, బోగోలు భాస్కర్‌రెడ్డి, దేవినేని శరత్‌బాబు, కలిచేటి శ్రీనివాసులురెడ్డి, రామలింగయ్య, మైనారిటీ నాయకుడు ఖాదర్‌భాషా, వసతిగృహ వార్డెన్ పార్వతి, సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# తోటపల్లి కామాక్షి నగర్ కు ఎమ్మెల్యే సోమిరెడ్డి

### ఎన్ టి ఆర్ భరోసా రెండేళ్ల నమ్మకంఇంటింటి ప్రచారం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 31

మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షి నగర్ లో మంగళవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఎన్ టి ఆర్ భరోసా టిడిపి రెండేళ్ల నమ్మకం ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొంటారని టిడిపి కార్యాలయం నిర్వాహకులు తెలిపారు

# గణనాధుని సేవలో టీటీడీ బోర్డు డైరెక్టర్ నన్నూరి నర్సిరెడ్డి

### స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్

కాణిపాకం, స్వర్ణ సాగరం ఆగస్టు 31:



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేసిన ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు ఉన్నారు.

# స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం

### ఆలయ అధికారులకు విరాళ అందజేస్తున్న దాతలు



కాణిపాకం, స్వర్ణ సాగరం ఆగస్టు 31:

కాణిపాకం శ్రీ వారి సిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం 1,00,116 రూపాయలుదాత వెంకట శివప్రసాద్ రెడ్డి , హైదరాబాద్ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేసిన సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఉన్నారు.

# జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు కాంపాటి శ్రీనివాస్‌కు సన్మానం

### ఎస్సీ,ఎస్టీ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి గుండెపంగు రమేష్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 31




సూర్యాపేట జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాంపాటి శ్రీనివాస్‌ను సోమవారం కోదాడ పట్టణంలోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద పార్టీ నాయకుడు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో ˇన్మానించారు.అనంతరం శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి సుదీర్ఘకాలంగా సేవలందించిన కాంపాటి శ్రీనివాస్‌కు పదవి ఇచ్చినందుకు రాష్ట్ర పౌరసరఫరాలు,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఎస్సీ, ఎస్టీ బాధితులకు చట్టప్రకారం సకాలంలో న్యాయం జరిగేలా,పునరావాస చర్యలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు.ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలలో అవినీతికి తావులేకుండా కమిటీ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్,బార్ అసోసియేషన్ నాయకుడు గాలి శ్రీనివాస్ నాయుడు, పాస్టర్ యెషయా,నాయకులు ఖాజా గౌడ్,ఎస్కే మునీర్, పిడతల శ్రీనివాస్,బరపటి కోటేశ్వరరావు,పాలడుగు సంజీవ్,గంధం జాని,కాంపాటి రామకృష్ణ, గజ్జి మస్తాన్ పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తి హత్యలో ఇద్దరు దుండగులు అరెస్టు

సూళ్లూరుపేట,స్వర్ణ సాగరం సెప్టెంబర్ 01 :



తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో గుర్తు తెలియని వ్యక్తిను హతమార్చి ఎలాంటి ఆధారాలు లభించక పోయిన పెను సవాల్ గా తీసుకొని దుండగులను అదుపులోకి తీసుకోన సూళ్లూరుపేట పోలీసులు.డీఎస్పీ చెంచాబాబు హత్య కేసు పై విలేకరుల సమావేశములో వివరాలు వెల్లడించారు.మరణించిన అపరిచిత వ్యక్తి కావడంతో మద్యం సేవించిన మైకంలో రైల్వేస్టేషన్కు ఎటుపోవాలో తెలియక నిధి వైన్ షాప్ వద్ద గత నెల ఆగస్టు 21వ తేదీన సుమారు రా 09.30 గం నుండి తిరుగుతుండడం గమనించిన ఇద్దరు దుండగులు చోరికి యత్నించడానికి ప్రయత్నించారు.అపరిచిత వ్యక్తి వద్ద విలువైన వస్తువులు ఉంటాయని గ్రహించి అతనిని వారి యొక్క మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని శ్రీహరికోట బస్సు గ్యారేజ్ వెనుక వైపున మణిదీప్ లేఅవుట్స్ తీసుకొని వెళ్లి అతనికి మద్యం తాగించి,గొడవ పెట్టుకొని రాయితో ముఖము మీద మోదీ, బీర్ సీసాతో మెడ ఎడమవైపు పొడవడంతో సదరు అపరిచిత వ్యక్తి రక్తము మడుగులో అక్కడికిఅక్కడే మృతిచెందడంతో,అతడి వద్ద ఉన్న బ్యాగును సోదా చేసిన నిందితులు అందులో బట్టలు,పూరి బాక్స్ మరియు రూ.200 నగదు తీసుకొని,బ్యాగులోని బట్టలు మరియు స్టీల్ టిఫిన్ బాక్స్ ను మన్నేముత్తరి రోడ్డులోని కోళ్ళమిట్ట స్మశానవాటికలో దగ్ధం చేసినట్లు దుండగులు పోలీసుల విచారణలో వేలాదించినట్టు డిఎస్పి చెంచుబాబు పత్రిక సమావేశములో తెలిపారు.ఈ సమావేశములో సూళ్ళురుపేట సీఐ మురళీకృష్ణ,ఎస్సై.అజయ్ కుమార్ మరియు వారి సిబ్బంది సహకారంతో కేసుని అత్యంత చాకచక్యంగా ఛేదించిన తమ సిబ్బందిను అభినందించిన డీఎస్పీ చెంచు బాబు.

# కల్వర్టుల అభివృద్ధికి మహోర్ధస

### కోట అభివృద్ధికి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ మరో అడుగు

### కోట పట్టణంలో అభివృద్ధి పరుగులు

### ఒక కల్వర్టు పని పూర్తి మరో కల్వర్టు పని పున:ప్రారంభం

స్వర్ణసాగరం కోట (ఆగస్టు31)

గత కొంత కాలంగా మరుగున పడిన కల్వర్టులు అభివృద్ధి గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ పూర్తి సహకారాలు అందిస్తున్నారని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. నెల్లూరు జిల్లా కోట స్వర్గీయ శ్రీ నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి విగ్రహం నుంచి శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానానికి వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన కల్వర్టు శిథిలావస్థ చెంది ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ సమస్యను గుర్తించి ఇరిగేషన్ శాఖ సహకారంతో పాత కల్వర్టును పూర్తిగా తొలగించి, నూతన కల్వర్టు నిర్మాణానికి పనులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ కోట పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో ఒక కల్వర్టు పని పూర్తి చేసిన వెంటనే మరో కల్వర్టు నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టామని విద్యార్థులకు,ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కల్పించే దిశగా అడుగులు వేశామని ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారం చూపిస్తూకోట పట్టణ అభివృద్ధి పనుల్లో ప్రత్యేక చొరవ చూపిస్తున్న శాసన సభ్యులు పాశం సునిల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మాణికల



పవన్ కుమార్, కోట మండలం రైతు సంఘం అధ్యక్షులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్, దారా సురేష్, మైనార్టీ నాయకులు నౌషద్ భాష, మండల కోశాధికారి అక్బర్ బాషా, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మీజురు మధు బాబు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ మరియు రిసెప్షన్ వేడుకలలో దండి నరేంద్ర: నూతన వధూవరులకు శుభాకాంక్షలు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు దండి నరేంద్ర వివిధ వివాహ, రిసెప్షన్ వేడుకలలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరుల కుటుంబాల నుండి అందిన ఆహ్వానాల మేరకు పలు ప్రాంతాల్లో జరిగిన ఈ శుభకార్యాల్లో ఆయన పాలుపంచుకుని, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో నరేంద్ర మాట్లాడుతూ, నూతన దంపతుల వైవాహిక జీవితం ప్రేమ, అన్యోన్యత, సుఖసంతోషాలు, మరియు సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.


**ఆత్మీయ పలకరింపులు, ఆశీస్సులు:**దండి నరేంద్ర సందర్శించిన కొన్ని ముఖ్యమైన వివాహ వేడుకల వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

**కుముస & యోగేష్ వివాహం । రామానుజపల్లి**

రామానుజపల్లిలో జరిగిన కుముస మరియు యోగేష్ వివాహ వేడుకలో దండి నరేంద్ర పాల్గొన్నారు. వ్యవసాయ కుటుంబాల నుండి వచ్చిన ఈ వధూవరులు ప్రస్తుతం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ రంగంలో విధులు నిర్వహిస్తున్నారు. వారి నూతన జీవితానికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

**నాగఝాన్సీ & వినోద్ వివాహం । శ్రీకాళహస్తి:**

శ్రీకాళహస్తిలో జరిగిన నాగఝాన్సీ మరియు వినోద్



వివాహ వేడుకలో దండి నరేంద్ర పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన ఈ వధూవరులు ప్రస్తుతం హైదరాబాద్ మరియు ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. వారి దాంపత్య జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు

**.యామిని & కృష్ణ సాయి వివాహం । వెంకటగిరి:**

వెంకటగిరిలో జరిగిన యామిని మరియు కృష్ణ సాయి వివాహ వేడుకలో దండి నరేంద్ర పాల్గొన్నారు. వరుడు డివిపాలెం, గూడూరుకు చెందినవారు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన వరుడు ప్రస్తుతం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేస్తున్నారు. ఈ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు.

**చెంచు జాహ్నవి & మధుసూదన్ రిసెప్షన్ ।**




**ఎర్రగుడిపాడు:**ఎర్రగుడిపాడులో జరిగిన చెంచు జాహ్నవి మరియు మధుసూదన్ రిసెప్షన్ వేడుకలో దండి నరేంద్ర పాల్గొన్నారు. వ్యవసాయ కుటుంబాల నుండి వచ్చిన ఈ వధూవరులు ఇరువురూ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. వారి నూతన జీవితానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు పలికారు.ఈ సందర్భంగా నూతన దంపతుల కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అలాగే , ఎన్ డి ఏ ,కూటమి నాయకులు, కార్యకర్తలతో దండి నరేంద్ర ఆత్మీయంగా ముచ్చటించి వారి ఆనందంలో భాగస్వామ్యవ ుయ్యారు. ఈ పర్యటనలు కేవలం శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా, ప్రజలతో మమేకమై వారి సంతోషంలో పాలుపంచుకోవడానికి ఒక సువర్ణావకాశంగా నిలిచాయి. దండి నరేంద్ర ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారు.

# విద్యుత్ కోతలతో.. చేమూరులో వరి పంట విలవిల,

### వంద ఎకరాల్లో ఎండుతున్న పంటలు.. పది రోజులుగా ఫీడర్‌లో తరచూ అంతరాయం,

### రాత్రివేళల్లోనూ మూడు రోజులు సరఫరా ఇస్తాం: ఏఈ బాలాజీ,





స్వర్ణసాగరం -తొట్టంబేడు,

విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలతో చేమూరు గ్రామంలోని సుమారు వంద ఎకరాల వరి పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఎల్నినో ప్రభావంతో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతోపాటు, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలకు అవసరమైన నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికందే దశలో ఉన్న పంటలు కళ్లెదుటే వాడిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

చేమూరు దళిత రైతులు లేట్ ఖరీఫ్ కింద సుమారు వంద ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం పంటలు పొట్ట, పక్వ దశలో ఉన్నాయి. ఈ సమయంలో చియ్యవరం విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి చేమూరు వెళ్లే ఫీడర్‌లో గత పది రోజులుగా తరచూ బ్రేక్‌డౌన్లు ఏర్పడుతున్నాయని రైతులు తెలిపారు. దీంతో మోటార్ల కింద సాగవుతున్న పంటలకు సకాలంలో నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన,..**విద్యుత్ సరఫరాలో నిరంతరం అంతరాయాలు ఏర్పడుతుండటంతో కొన్ని వ్యవసాయ మోటార్లు సైతం కాలిపోయాయని రైతులు వాపోయారు. సరఫరాను సక్రమంగా అందించాలని లైన్‌మెన్‌కు పలుమార్లు విన్నవించినా స్పందన సరిగా లేదని ఆరోపించారు. ఇప్పటికే ఎండల కారణంగా పొలాల్లోని నీటి తడులు త్వరగా ఆవిరైపోతున్నాయని, ఈ సమయంలో విద్యుత్ అంతరాయాలు పంటలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.

**నష్టపరిహారం అందించాలి,**రైతుల సమస్యను విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతోపాటు, పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఒక ప్రకటనలో కోరారు.

**మూడు రోజులు రాత్రివేళల్లోనూ సరఫరా,...**రైతుల సమస్యపై తొట్టంబేడు విద్యుత్ శాఖ ఏఈ బాలాజీని వివరణ కోరగా.. సోమవారం చేమూరు గ్రామంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా మూడు రోజులపాటు రాత్రివేళల్లోనూ విద్యుత్ సరఫరా అందించేలా లైన్‌మెన్‌ను ఆదేశించినట్లు వెల్లడించారు.

# వైఎస్సార్‌సీపీ శ్రేణులపై అక్రమ బైండోవర్ కేసులు ఆపాలి,

### తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన ఉన్నం వాసుదేవ నాయుడు,





స్వర్ణసాగరం -తొట్టంబేడు,

మండలంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సానుభూతి పరులపై పోలీసులు అక్రమంగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారని, వాటిని తక్షణమే నిలిపివేయాలని వైఎస్సార్‌సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్, మండల మేజిస్ట్రేట్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు,సానుభూతిపరులను పోలీసులు కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కూడా ప్రకటించకముందే పోలీసులు హడావుడి చేస్తూ తమ పార్టీ శ్రేణులను భయపెడుతున్నారని విమర్శించారు.లింగమ నాయుడుపల్లి పంచాయతీ పరిధిలోని కురవకనేరి గ్రామంలో ఈ నెల 28న శ్రీరామ మందిరం కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా యువకులు మైక్ ఏర్పాటు చేసి భజన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని పోలీసులు చెప్పడంతోపాటు, గ్రామస్తులను పోలీస్ స్టేషన్‌కు రావాలని ఫోన్లు చేశారని పేర్కొన్నారు.అదేవిధంగా జ్ఞానమ్మకండ్రిగ పంచాయతీలో ఇద్దరు పదేళ్లలోపు బాలురు గొడవపడిన ఘటనలో ఒక బాలుడిని రమణారెడ్డి అనే వ్యక్తి కొట్టాడని ఆరోపించారు. బాలుడిని ఎందుకు కొట్టారని ప్రశ్నించిన గ్రామస్తులపై కూడా టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేయించారని తెలిపారు.రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తమ పార్టీ కార్యకర్తలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఉన్నం వాసుదేవ నాయుడు ఆరోపించారు. అక్రమ కేసులను వెంటనే నిలిపివేయకపోతే పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలపై అనవసర కేసులు నమోదు చేయకుండా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని తహసీల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మాజీ మండల అధ్యక్షుడు కోవి చంద్రయ్య నాయుడు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు డాక్టర్ కోగిలి సుబ్రహ్మణ్యం, చింతా రాజేంద్ర, జె.శ్రీరాములు రెడ్డి, పి.గిరిధర్‌రెడ్డి, ఎం.అల్లెయ్య, టి.మురళి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సి.వెంకట సుబ్బయ్య.

చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 31





సోమవారం సి.వెంకట సుబ్బయ్య చిత్తూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా బాధ్యతలను స్వీకరించారు.అనంతరం చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# పేదలకు వరం.. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పథకం

చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 31

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో అమలవుతున్న ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పథకం (గ్రావీదీజ్రీ) దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు పెద్ద భరోసాగా నిలుస్తోందని, ఇది నిరుపేదలపాలిటీ వరమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు.సోమవారం చిత్తూరులోని పి వి కే ఎన్. డిగ్రీ కళాశాలలో ఫార్మాస్యూటికల్స్ అండ్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (గ్రావీదీ×) ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ చెకప్ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ మాట్లాడుతూ..ప్రధాని మోదీ లక్ష్యం ఒక్కటే – దేశంలో ఏ ఒక్క పేద కూడా మందుల ఖర్చు భరించలేక ఇబ్బంది పడకూడదనీ,అదే గ్రావీదీజ్రీ ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ పథకం ద్వారా రసాయనాలు ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 18,646 కి పైగా జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. రాబోయే ఏడాదిలో వీటిని 25,000 కు పెంచనున్నారని పేర్కొన్నారు.ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యాన్ని.. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు. బయట మార్కెట్లో





రూ.100 ఉన్న బ్రాండెడ్ మందు, మన జన ఔషధి కేంద్రంలో రూ.10 నుండి రూ.50 కే లభిస్తుంది. అంటే 50% నుండి 90% వరకు తక్కువ ధర.తక్కువ ధర అంటే తక్కువ నాణ్యత అనే అపోహను తొలగించిన కేంద్ర ప్రభుత్వం, అన్ని మందులను ఔషూ–+వీూ ప్రమాణాలు కలిగిన కంపెనీల నుండి తీసుకొని, ప్రభుత్వ ల్యాబ్ లలో పరీక్షించిన తర్వాతే ప్రజలకు అందిస్తోంది.గ్రామీణ, పట్టణ మహిళల కోసం కేవలం రూ. 1 కే 'సువిధ' శానిటరీ న్యాప్ కిన్ లు అందిస్తోంది.నిరుద్యోగ ఫార్మసిస్టులు, మహిళలు, దివ్యాంగులు, ూజ/ూ యువత సొంతంగా జన ఔషధి కేంద్రం పెట్టుకుంటే ప్రభుత్వం రూ.2 లక్షల వరకు ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తోంది. ఇది ఉపాధి కల్పనతో పాటు సేవ కూడా.మన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జన ఔషధి కేంద్రాలను మరింత విస్తరించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు . ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బ్రాండెడ్ మందులకు బదులు జనరిక్ మందులను వినియోగించి డబ్బు ఆదా చేసుకోవాలని సూచించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.అనంతరం ఆయన,చూడా చైర్ పర్సన్ కఠారి హేమలత, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఫార్మాస్యూటికల్స్ అండ్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (గ్రావీదీ×) కార్యక్రమ నిర్వహణతో కలిసి హెల్త్ చెకప్ స్టాల్స్ ను పరిశీలించారు.

## చెరుకూరి వసంత కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

వసంత్ కుమార్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన చిత్తూరు పార్లమెంట్ సభ్యుల



చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 31

ఇటీవల గుండెపోటుతో కానరాని లోకాల కేగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకూరి వసంత కుమార్ కుటుంబ సభ్యులను సోమవారం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ , చూడా చైర్ పర్సన్ కటారి హేమలత, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, కూటమి శ్రేణులతో కలిసి పరామర్శించారు.చెరుకూరి వసంత కుమార్ గృహానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ముందుగా వసంత కుమార్ చిత్ర పటానికి ఘన నివాళులర్పించారు. ఆయన తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.అనంతరం వసంత కుమార్ సతీమణిని, పిల్లలను పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., వసంత కుమార్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే వారిలో ధైర్యాన్ని నింపారు. వసంత కుమార్ లేనిలోటు తీర్చలేనిదిని ఆవేదన వ్యక్తం చేసినచిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఏసీటీ రిపోర్టర్ వాక రమేష్ దుర్మరణం..

– జాతీయ రహదారిపై ఆటో బోల్తా పడిన దుర్ఘటన



మనుబోలు, స్వర్ణ సాగరం :

మండలం లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది విధులతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం గళం వినిపించే యువ జర్నలిస్ట్ రోడ్డు ప్రమాదన రూపంలో మృత్యువు వాతపడ్డారు. మనుబోలు నుండి రామదాసు కండ్రిగకు ఆటోలో వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల ఏసీటీ రిపోర్టర్ వాక రమేష్ దుర్మరణం చెందారు. మనుబోలు మండలం పరిధిలోని కొమ్మలపూడి వద్ద జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రమేష్ ప్రయాణిస్తున్న ఆటో అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు స్పందించి హుటాహుటిన ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు.సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి శాసనసభ్యులు): ఎప్పుడూ చిరునవ్వుతో, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్సాహంగా పనిచేసే రిపోర్టర్ వాక రమేష్ ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి (జాతీయ కాంగ్రెస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు): చిన్న వయస్సు లోనే జర్నలిజం రంగంలో సేవలు అందిస్తున్న రమేష్ మరణం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.మండలంలోని పలు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు రమేష్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎల్లప్పుడూ తోటి జర్నలిస్టులకు చేదోడు వాదోడుగా ఉంటూ, సమాజహితమే ధ్యేయంగా వార్తలు అందించే రమేష్ మరణవార్త తెలుసుకున్న సాటి జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నెల్లూరు జిల్లా ప్రెస్ సర్కిల్ ,స్థానిక విలేకరులు ఈ విషాద ఘటనతో శోకసముద్రంలో మునిగిపోయారు. యువ జర్నలిస్ట్ మృతి పట్ల పలువురు ప్రముఖులు, మీడియా ప్రతినిధులు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ నివాళులు అర్పించారు.

# యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి

రవాణా మార్గాల్లో విస్తృత తనిఖీలు, నిఘా పెంచాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 31

దేశ భవిష్యత్తుకు అవసరమైన యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు – – అవగాహన కార్యక్రమాలు ఎన్కిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, చీజూ=ణ) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి ఆర్డీఓలు, పోలీసు అధికారులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఈగల్ టీమ్ తదితర అధికారులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు మరింత సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాల మధ్య రవాణాకు రైల్వే, ఆర్టీసీ ప్రధాన మార్గాలుగా ఉన్నందున, ఈ మార్గాల్లో తనిఖీలు, నిఘాను మరింత పటిష్టం చేయాలని



తెలిపారు.ఆర్టీసీ అధికారులు తమ పరిధిలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు, రాండమ్ చెకింగ్ విధానం, డ్రైవర్లు, కండక్టర్లకు ఇస్తున్న శిక్షణ, పోలీసుల సహకారంతో నిర్వహిస్తున్న తనిఖీలు తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి అన్ని డిపో మేనేజర్లు, డీఎం, ఆర్ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి నుంచి లిఖితపూర్వక నివేదికలు తీసుకోవాలని ఈగల్ టీమ్‌ను ఆదేశించారు.డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడే వారిపై ముందస్తు నిఘా పెంచాలని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత వ్యక్తులకు అవగాహన కల్పించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఎక్సైజ్ శాఖ, ఆర్డీఓలు, డీఎస్పీలు, పోలీసు శాఖ, ఈగల్ సెల్ అధికారులు తమ పరిధిలో చేపడుతున్న చర్యలపై లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని తెలిపారు.యువతను మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా చేయడానికి పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, మెడికల్ కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆర్డీఓలు, డీఎస్పీల ఆధ్వర్యంలో క్లస్టర్ స్థాయిలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన నష్టాలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు.మాదకద్రవ్యాల నియంత్రణలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వామ్యం చేసి, ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చర్యలను నిరంతరం కొనసాగించాలని స్పష్టం చేశారు.డ్రగ్స్ లేదా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసినట్లయితే పోలీసు శాఖకు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972, 9490617896కు సమాచారం అందించాలని, సమాచారమిచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.'

## చిత్తూరు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు -- ఇన్‌స్పెక్టర్ శ్రీ చిన్న పెద్దయ్య

చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 31



చిత్తూరు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఖూ గారి ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్–డివిజన్ డి.ఎస్పీ శ్రీ జె.వెంకటనారాయణ గారి ఆధ్వర్యంలో చిత్తూరు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు పోలీస్ యాక్ట్‌కు సంబంధించిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని చిత్తూరు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చిన్న పెద్దయ్య గారు తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ గారు మాట్లాడుతూ, పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు తదితర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా కనీసం 72 గంటల ముందుగా పోలీసులకు సమాచారం అందించి, అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు. అనుమతి లేకుండా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు.30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ గారు హెచ్చరించారు.ప్రజల శాంతిభద్రతలు, ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మరియు ఇతర సంస్థలు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ గారు విజ్ఞప్తి చేశారు.

## నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

పూతలపట్టు.స్వర్ణసాగరం ఆగస్టు 31



పూతలపట్టు మండలం పంచాయతీ లక్ష్మయ్య ఊరిలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి గోపి సతీమణి తేజశ్రీ నూతనంగా నిర్మించిన శ్రీ నిలయం గృహప్రవేశానికి పలువురు రాజకీయ నాయకులు సోమవారం పాల్గొన్నారు .ఆత్మీయులు గంగారపు గోపి సతీమణి తేజశ్రీ ఎంతోకాలంగా కంటున్న సొంతింటి కల సాకారం కావడం ఎంతో సంతోషకరం పలువురు నాయకులు కొనియాడారు. శనివారంనూతన గృహానికి విచ్చేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలియజే శారు. ఆయనతోపాటు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికరి మురళీమోహన్ చిత్తూరు శాసనసభ్యులు గురజాలజగన్మోహన్ చూడ చైర్మన్ కటారి హేమలత ఎంపీ దుగ్గు మల్ల వరప్రసాద్ , సి కె లావణ్య,పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చిత్తూరు చూడా చైర్మన్ కటారి హేమలత, జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, సీనియర్ నాయకులు చంద్ర మౌళి ., జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, మాజీ జెడ్పిటిసి లలితమ్మ మాజి చైర్మన్ చిత్రానాయుడు, కన్వీనర్ లు హరిబాబు, వెంకటేశ్వర చౌదరి, ధరణి ప్రసాద్, మొరార్జీ యాదవ్, గుంటూరు మురళి, స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చి నూతనంగా నిర్మించినఇంట్లో సుఖశాంతులు ఆరోగ్యం ఆనందం ఐశ్వర్యం ఎల్లప్పుడూ ఉండాలని లక్ష్మీదేవి అనుగ్రహం ఈ కుటుంబం పై నిత్యం ఉండాలని కోరారు

## డ్రగ్స్, సోషల్ మీడియాపై యువత అప్రమత్తంగా ఉండాలి,

-- సీనియర్ న్యాయవాది గుమ్మల రాజేశ్వరరావు,

వంశీ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు,



స్వర్ణసాగరం– శ్రీకాళహస్తి,

యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతో పాటు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సీనియర్ న్యాయవాది గుమ్మల రాజేశ్వరరావు సూచించారు. శ్రీకాళహస్తి భాబు అగ్రహారం సమీపంలోని వంశీ జూనియర్ కళాశాలలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సోషల్ మీడియా, రీల్స్ వల్ల తలెత్తే సమస్యలు, వాటికి సంబంధించిన చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు కొంతమంది యువత బానిసలుగా మారి మత్తు ప్రభావంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితం, కుటుంబం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని వివరించారు.అదేవిధంగా సెల్‌ఫోన్, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రీల్స్, పోస్టులు, వీడియోల పేరుతో చేసే కొన్ని చర్యలు భవిష్యత్తులో ఇబ్బందులకు దారితీయవచ్చని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు చేయడం వల్ల తలెత్తే చట్టపరమైన పరిణామాలు, సైబర్ నేరాలు, వాటి నుంచి రక్షించుకునే మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.యువత చట్టాలపై అవగాహన పెంచుకుని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యపై దృష్టి సారించాలని, తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శ్రీరామ్, గరికపాటి రమేష్‌బాబు, పారా లీగల్ వాలంటీర్, కోర్టు సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా పురస్కారం అందుకున్న. - పుష్ప కు జిల్లా కలెక్టర్ అభినందనలు

చిత్తూరు:( శ్రీరంగరాజపురం): స్వర్ణ సాగరం: ఆగస్టు 31:



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం చేతుల మీదుగా తెలుగు భాష పురస్కారం అందుకున్న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పుష్ప గారికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తన కార్యాలయంలో అభినందనలు తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకై సెక్షన్ 30 యాక్ట్ అమలు --డీఎస్పీ వై. శ్రీనివాస రావు



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 31

రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలో 2026 సెప్టెంబర్ నెల 1 వ తేదీ నుండి సెప్టెంబర్ నెల 30 వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌కు సంబంధించిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు మరియు ఇతర గుంపులుగా నిర్వహించే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలోని రేణిగుంట, గాజులమండ్యం, ఏర్పేడు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేల్, పుల్లంపేట మరియు పెనగలూరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పి. మహేష్ బాబు

చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 31



సోమవారం పి. మహేష్ బాబు చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా బాధ్యతలను ట్రాఫిక్ స్టేషన్ నందు స్వీకరించారు.అనంతరం చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## ఇలకురుపాడు ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం

గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ



స్వర్ణసాగరం కోట (ఆగస్టు 31)

నెల్లూరు జిల్లా కోట మండల పరిధిలోని ఇలకురుపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో అధికారులు కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ప్రజలకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, వాటి ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలపై అవగాహనా చేసారు గ్రామస్తులకు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, హౌసింగ్ ఏ ఈ , ఐసీడీఎస్, సోషల్ వెల్ఫేర్ శాఖల అధికారులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిజినెస్

### భారతీయ జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతం.. ఆర్బీఐ అంచనాలకు మించి నమోదు




భారత జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) వృద్ధిరేటు అంచనాలను మించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి త్రైమాసికంలో జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది ఆర్బీఐ అంచనాలకంటే అధికం. ఆర్బీఐ 7 శాతం వృద్ధినే అంచనా వేయగా.. 7.8 శాతం వృద్ధి రేటు నమోదైంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో, తొలి త్రైమాసికం అయిన ఏప్రిల్-జూన్ నెలల్లో భారత జీడీపీ అంచనాల వివరాల్ని కేంద్రం సోమవారం వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా అసాధారణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఇండియా గణనీయమైన వృద్ధి సాధించిందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీడీపీ రూ.75.46 లక్షల కోట్లుగా ఉండగా.. ఈ ఏడాది రూ.81.36 లక్షల కోట్లు అంచనా వేసినట్లు తెలిపింది. ప్రస్తుత ధరల ప్రకారం జీడీపీ లేదా నామినల్ జీడీపీ అంచనా రూ.88.27 లక్షల కోట్లుగా ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఇదే మొదటి త్రైమాసికంలో జీడీపీ విలువ రూ.80 లక్షల కోట్లుగా నమోదైంది. దీంతో ఇప్పుడు 10.3 శాతం వృద్ధిని కనబర్చింది. గ్రాస్ వాల్యూ యాడెడ్ కూడా వృద్ధిని నమోదు చేసింది.

### నష్టాల్లో ముగిసిన సూచీలు.. సెన్సెక్స్ 307 పాయింట్లు డౌన్

**ముంబయి:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు సూచీలపై మరోసారి ప్రభావం చూపాయి. అమెరికా- ఇరాన్ పరస్పరం దాడులకు దిగడం, క్రూడాయిల్ ధరలు మళ్లీ పెరగడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు నష్టపోయాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, రియల్టీ, మీడియా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 77,130.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,264.51) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,751.32 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 307.24 పాయింట్ల నష్టంతో 76,957.27 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 95.25 పాయింట్ల నష్టంతో 24,080.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 91.31 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,451 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పసిడి ప్రియులకు షాక్.. రూ.12,500 పెరిగిన గోల్డ్ రేటు!

బంగారం ధరలు ఊహకందని రీతిలో విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి ధరల్లో గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఆగస్టు 01న రూ.1,44,220 వద్ద ఉన్న గోల్డ్ రేటు, ఈ రోజుకు (ఆగస్టు 31) రూ.1,56,770 వద్దకు చేరింది. దీన్నిబట్టి చూస్తే.. నెల రోజుల్లో పసిడి ధరల్లో ఎంత మార్పు జరిగిందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ఈ నెల (ఆగస్టు) ప్రారంభంలో హైదరాబాద్, విజయవాడలలో రూ.1,44,220 వద్ద ఉన్న 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు, ఆగస్టు 31కి రూ.1,56,770 వద్దకు చేరింది. అంటే నెల రోజుల్లో రూ.12550 పెరిగిందన్నమాట. 22 క్యారెట్ల రేటు రూ.1,32,200 నుంచి రూ.1,43,700 (రూ.11,500 పెరిగింది) వద్దకు చేరింది. ఢిల్లీ కూడా బంగారం ధరలలో చాలా మార్పులు జరిగాయి. ఇక్కడ నెల ప్రారంభంలో రూ.1,32,350 వద్ద ఉన్న 22 క్యారెట్ల గోల్డ్ రేటు నేటికి రూ.1,43,700 (రూ.11350 పెరిగింది) వద్దకు చేరింది. 24 క్యారెట్ల రేటు రూ.1,44,370 నుంచి రూ.1,56,770 (రూ.12400 పెరిగింది) వద్దకు చేరింది. ఇక వెండి ధరల విషయానికి వస్తే.. కేజీ సిల్వర్ రేటు 30 రోజుల్లో రూ.2.35 లక్షల నుంచి రూ.2.60 లక్షలకు చేరింది. అంటే నెల రోజుల్లో 25000 రూపాయలు పెరిగింది. ఈ ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత




పరిస్థితులు చూస్తుంటే.. పెరిగే అవకాశం ఉందని స్పష్టంగా అర్థమైపోతుంది.

# ఇంటర్నెట్ లేకున్నా.. యూపీఐ చెల్లింపులు

ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ప్రత్యేక సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇంటర్నెట్ లేకపోయినా వారు యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలుగా సర్వీస్‌ను ఆవిష్కరించింది. దీంతో 20 కోట్ల మందికి పైగా ఫీచర్ ఫోన్ వినియోగదారులు డిజిటల్ చెల్లింపులు చేసేందుకు వీలు కలగనుంది. 2జీ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాల్లో నమ్మకమైన లావాదేవీలు నిర్వహించేందుకు ఎస్ఎంఎస్ ఆధారిత వ్యవస్థను ఈ యూపీఐ123పే ఉపయోగించుకుంటుంది. ఈ సర్వీస్‌ను విస్తరించేందుకు నోకియా, హెచ్ఎండీ, లావా ఇంటర్నేషనల్, ఐటెల్ మొబైల్ సంస్థలతో ఫోన్‌పే భాగస్వామ్యం కుదుర్చుకుంది. ప్రీ బండిల్డ్‌గా.. అంటే ఫోన్ కొనుగోలు చేసేటప్పుడు ఫోన్‌తో పాటే వస్తుంది. ఏథర్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్.. రూ.లక్షకే 'కోణార్క్'
"స్మార్ట్‌ఫోన్‌లకే పరిమితమైన డిజిటల్ చెల్లింపులు 'ఖూ× 123ఖుఎ' సర్వీస్ ద్వారా దేశంలోని ప్రతి మూలకూ విస్తరిస్తాయి" అని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ అన్నారు. అందరికీ సమానస్థాయిలో సేవలు అందించే ఉద్దేశంతోనే దీనిని తీసుకొచ్చామన్నారు. దీనిద్వారా యూజర్లు వ్యక్తులకు, వ్యాపారులకు చెల్లింపులు చేయొచ్చని పేర్కొన్నారు. కెమెరా




కలిగిన ఫీచర్ ఫోన్ వినియోగదారులు స్కాన్ చేసి చెల్లింపులు చేయొచ్చు. కేవలం చెల్లింపులే కాకుండా బ్యాలెన్స్ తనిఖీ చేయడం, లావాదేవీ హిస్టరీ కూడా తెలుసుకోవచ్చు. తొలిసారి ఈ సదుపాయాన్ని వినియోగించే వారి కోసం ఏఐ హెల్ప్‌లైన్‌ను కూడా ఫోన్‌పే అందుబాటులోకి తెచ్చింది. ఇంగ్లిష్ సహా 12 భారతీయ భాషల్లో ఈ సేవల్ని వినియోగించాలో వివరిస్తుంది. భవిష్యత్‌లో బిల్లు పేమెట్లు, రీఛార్జీ వంటి సేవలనూ అందుబాటులోకి తెస్తామని ఫోన్‌పే తెలిపింది.

# మంధాన కెరీర్‌లో మరో మైలురాయి.. అత్యధిక పరుగులతో రెండో ర్యాంక్..!

అంతర్జాతీయ క్రికెట్‌లో భారత ఓపెనర్ స్మృతి మంధాన( రికార్డుల మోత మోగిస్తోంది. మూడు ఫార్మాట్లలో కలిపి మూడొందలకు పైగా మ్యాచ్‌లు ఆడిన మంధాన.. అత్యధిక పరుగుల జాబితాలో రెండో ర్యాంక్ సాధించింది. మహిళల ఆసియాకప్ తొలి మ్యాచ్‌లో థాయ్‌లాండ్‌పై 19 పరుగులు చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్ న్యూజిలాండ్ దిగ్గజం సుజీ బేట్స్‌ను దాటేసింది. అంతర్జాతీయంగా మహిళల క్రికెట్‌లో 10,756 రన్స్‌తో మంధాన రెండో స్థానంలో నిలిచింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డుల హోరు కొనసాగుతోంది. ఈమధ్యే లార్డ్స్ టెస్టుతో మూడొందల అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన మంధాన.. అర్ధ శతకంతో చెలరేగింది. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన లార్డ్స్ మైదానంలో నిర్వహిస్తున్న మొట్టమొదటి మహిళల టెస్టులో తొలి ఫిఫ్టీ మంధాన నమోదు చేయడం విశేషం. మూడు ఫార్మాట్లలో అదరగొడుతున్న ఓపెనర్.. మరో రికార్డు పట్టేసింది. అంతర్జాతీయంగా అత్యధిక పరుగులు చేసిన రెండో మహిళగా అవతరించింది. దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో థాయ్‌లాండ్‌పై 19 రన్స్ చేసిన మంధాన.. సుజీ బేట్స్(న్యూజిలాండ్ మాజీ క్రికెటర్)ను వెనక్కి నెట్టేసింది. ప్రస్తుతం మంధాన ఖాతాలో10,756 పరుగులు ఉండగా.. భారత్‌కే చెందిన మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్10,868 రన్స్‌తో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటివరకూ 9 టెస్టుల్లో 788 పరుగులు, 120 వన్డేల్లో 5,411 రన్స్, 172 టీ20ల్లో 4,557 పరుగులు చేసిందీ మంధాన.

**వన్డేల్లో వెయ్యి పరుగులతో**







నిరుడు వన్డేల్లో వెయ్యి పరుగులతో చెలరేగిన మంధాన.. ఆస్ట్రేలియా దిగ్గజం బెలిండా క్లార్క్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టింది. ఆసీస్ వెటరన్ అయిన క్లార్క్ 1997లో 970 రన్స్‌తో చరిత్ర సృష్టించింది. అప్పటినుంచి .. దాదాపు 27 ఏళ్లుగా చెక్కు చెదరని రికార్డును మంధాన బ్రేక్ చేసింది. మొత్తంగా 18 ఇన్నింగ్స్‌ల్లో మంధాన 59.00 సగటుతో 1,062 పరుగులు సాధించింది. అంతేకాదు వన్డేల్లో ఒక ఏడాదిలో అత్యధిక పరుగుల రాణుల జాబితాలో మంధాన టాప్‌లో కొనసాగుతుండగా.. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్డ్ 2022లో 882 రన్స్‌తో మూడో స్థానంలో ఉంది. డెబ్బీ హాక్లే (న్యూజిలాండ్) 1997లో 880 రన్స్‌తో నాలుగో స్థానంలో నిలవగా.. 2016 లో ఆ దేశానికే చెందిన అమీ సటెర్‌వైటీ 853 పరుగులతో ఐదో స్థానం దక్కించుకుంది.

### ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యాన్ని వదులుకోం.. శ్రీలంక క్రికెట్..!



మొట్టమొదటి మహిళల చాంపియన్స్ ట్రోఫీ వేదికపై అనిశ్చితి కొనసాగుతుంది. శ్రీలంక నుంచి టోర్నీని తరలించేందుకు ఐసీసీ సిద్ధమైన నేపథ్యంలో మరి ఎక్కడ నిర్వహిస్తారు? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిస్థితుల్లో లంక తాత్కాలిక ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ మాత్రం అరంగేట్రం సీజన్ ఆతిథ్య హక్కులను ఎట్టిపరిస్థితుల్లోనే వదులుకునేందుకు సిద్ధంగా లేమని అంటోంది.. ఎలాగైనా సరే ఈ మెగా ఈవెంట్‌ను తమ దేశంలో జరిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనుందీ కమిటీ. శ్రీలంక క్రికెట్‌పై అసంతృప్తితో మహిళల ఛాంపియన్స్ ట్రోఫీని వేరే దేశంలో నిర్వహించేందుకు ఐసీసీ ఆలోచిస్తోంది. వేదిక తరలింపు అంశం తెరపైకి రావడంతో అప్రమత్తమైంది లంక క్రికెట్. ఇది అరంగేట్రం సీజన్ కావడంతో ఎలాగైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాత్కాలిక ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ గట్టిగా ప్రయత్నిస్తోంది. అందుకోసం అత్యవసరంగా సంస్కరణలకు సిద్ధమవుతోంది. తాము ఐసీసీని ఒప్పించి మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ అరంభ సీజన్‌ను లంకలోనే జరిగేలా చూస్తామని మధ్యంతర కమిటీ చైర్మన్ ఎరాన్ విక్రేమరత్నా తెలిపాడు. 'శ్రీలంక క్రికెట్‌లోని లోపాలను పునాది నుంచి సరి చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో మేము వెనక్కి తగ్గం. శ్రీలంక క్రికెట్‌లో ప్రభుత్వ జోక్యం చేసుకుంటున్న అంశాలను ఐసీసీ మా దృష్టికి తీసుకురాలేదు. కాబట్టి.. మేము తీసుకుంటున్న చర్యలను వివరించి.. మా దేశంలోనే టోర్నీ జరిపేలా ఐసీసీని ఒప్పిస్తాం' అని మధ్యంతర కమిటీ సభ్యుడు ప్రకాశ్ షఫ్టెర్ వెల్లడించాడు. ఇదే కమిటీలో సభ్యుడైన కుమార సంగక్కర(ఖబఝ్ఖుతీఖు ఞాఖుఅస్త్రుుఎఝ్ఖుతీఖు) మాట్లాడుతూ.. ఐసీసీతో బలమైన అనుబంధం కొనసాగించాలని అభిప్రాయపడ్డాడు. 'శ్రీలంక క్రికెట్‌కు కొత్త రాజ్యాంగం తీసుకొస్తున్నాం. ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకుంటాం' అని సంగక్కర పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### మళ్లీ తెరపైకి 'ఇంప్యాక్ట్ రూల్'.. ఫ్రాంచైజీల అభిప్రాయం కోరిన బీసీసీఐ..!




ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో హాట్‌టాపిక్ అయిన 'ఇంప్యాక్ట్ రూల్' మళ్లీ తెరపైకి వచ్చింది. మూడేళ్లుగా వివాదాస్పదంగా మారిన ఈ నియమంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి తాజాగా ఫ్రాంచైజీల అభిప్రాయం కోరింది. ప్రతి సీజన్‌లో ఈ నిబంధనను కొందరు ఆటగాళ్లు విమర్శిస్తుండగా.. మరికొందరు మద్దతిస్తున్నందున ఇంప్యాక్ట్‌పై తమతమ ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని తెలిపింది బీసీసీఐ. ఈ అంశంతో పాటు మరిన్ని విషయాలపై కూడా పది జట్ల యాజమాన్యం అభిప్రాయాలను కోరింది భారత బోర్డు. ఐపీఎల్‌లో ఆల్‌రౌండర్ల పాలిట శాపంలా మారిన ఇంప్యాక్ట్ నిబంధనపై బీసీసీఐ అభిప్రాయ సేకరణకు సిద్ధమైంది. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శుభ్‌మన్ గిల్ వంటి స్టార్లు ఈ నియమంపై వ్యతిరేకత వ్యక్తం చేసినందున.. మరో సీజన్‌లో దీన్ని ఉంచాలా? వద్దా? అనేదానిపై బీసీసీఐ ఆలోచిస్తోంది. ఈ క్రమంలోనే ఈ మెగా లీగ్‌కు ప్రత్యేక ఆకర్షణగా 2023లో ప్రవేశ పెట్టిన ఈ నియమంపై తమ నిర్ణయాన్ని తెలపాలని ఫ్రాంచైజీలను కోరింది బీసీసీఐ. అంతేకాదు ప్లేయర్లు.. మ్యాచ్ అధికారులు ప్రాంతం అంపైరింగ్, ప్రాక్టీస్ సెషన్.. ఆటకు అనువైన పరిస్థితులు.. వీటిపై కూడా ఫ్రాంచైజీల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోనుంది. ఆగస్టు 31, సోమవారం లోగా తమ స్పందన తెలియజేయాలని పది జట్లకు గడువు విధించింది బీసీసీఐ. ఫ్రాంచైజీల నుంచి అందిన రివ్యూలను బట్టి వచ్చే సీజన్‌లో అవసరమైన చర్యలు తీసుకోనుంది బోర్డు. అలానే 19వ సీజన్‌లో విమర్శలకు కేంద్రంగా మారిన ప్లేయర్లు, మ్యాచ్ అధికారుల ప్రాంతంలోకి ఇతరుల ప్రవేశంపై కూడా బీసీసీఐ కఠినమైన చర్యలు తీసుకోనుంది.

# బాలయ్య కొత్త సినిమాకు రెండక్షరాల టైటిల్ ఫిక్స్ సెప్టెంబర్ 6న భారీ ప్రకటన




నందమూరి నటసింహం బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో 'వీరసింహారెడ్డి' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని అందించిన ఈ కాంబినేషన్ మరోసారి చేతులు కలపడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో మొదటి నుంచే ఉంది. బాలయ్య పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లిమ్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. తాజాగా ఈ మూవీకి సంబంధించి మేకర్స్ కీలక అప్డేట్ ఇచ్చారు. సినిమా అధికారిక టైటిల్‌తో పాటు థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను సెప్టెంబర్ 6న ప్రకటించనున్నట్లు వెల్లడించారు. దీంతో నందమూరి అభిమానుల్లో ఒక్కసారిగా ఆసక్తి పెరిగింది.  కోసం ఇప్పటికే రెండు పవర్‌ఫుల్ టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్లు గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి.  (దాదా) అనే టైటిల్స్‌లో ఒకదాన్ని సినిమాకు ఖరారు చేసే అవకాశం ఉందని టాక్ వచ్చింది. బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు, గోపీచంద్ మలినేని మార్క్ యాక్షన్ ఎలిమెంట్స్‌కు ఈ రెండు టైటిల్స్ బాగా సెట్ అవుతాయని చిత్ర వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం 'దాదా' టైటిల్‌నే దాదాపుగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక క్లారిటీ మాత్రం సెప్టెంబర్ 6న రానుంది. ఆ రోజే టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించనుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. గోపీచంద్ మలినేని ఈసారి బాలయ్యను సరికొత్త యాక్షన్ అవతార్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తోంది.




## శ్రీవిష్ణు నుంచి మరో కొత్త సినిమా.. కామెడీకి దూరంగా ఎమోషనల్ కథతో వస్తున్న యంగ్ హీరో!

వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న యంగ్ హీరో శ్రీవిష్ణు మరో కొత్త సినిమాను ప్రకటించారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీవిష్ణు.. ఈసారి మాత్రం సరికొత్త ఎమోషనల్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ సమర్పణలో హారికా సూర్యదేవర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు సన్నీ సంజయ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. హారికా హాసిని ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత చినబాబు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ గ్లింప్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. చిన్నప్పటి నుంచి ఎన్నో కలలు కనే ఓ సాధారణ మధ్యతరగతి అబ్బాయి.. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, బాధ్యతల కారణంగా తన ఆశలను పక్కన పెట్టి సాధారణ జీవితాన్ని కొనసాగించే పరిస్థితిని ఇందులో చూపించినట్లు తెలుస్తోంది. మంచి కాలేజీలో చదవాలనే కోరిక ఉన్నా కుటుంబ పరిస్థితుల కారణంగా సాధారణ కాలేజీలో చదవడం.. జీవితంలో ఎన్నో సాధించాలని ఆశించినా కుటుంబ బాధ్యతల కోసం ఉద్యోగం చేయడం.. ఇలా ఎంతోమంది మిడిల్ క్లాస్ యువకుల జీవితాల్లో ఎదురయ్యే పరిస్థితులను ఈ సినిమాలో చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది. శ్రీవిష్ణు సినిమాలంటే సాధారణంగా కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు డిఫరెంట్ కాన్సెప్ట్‌లు గుర్తుకొస్తాయి.



# 'వేట' ఓ గ్రామీణ కథ

అశోక్ కోటిపల్లి దర్శకత్వంలో సందీప్ సరోజ్, సాత్విక జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'వేట'. ఈ మూవీకి సంబంధించిన పూజా కార్యక్రమం? సోమవారం(ఆగస్టు 31) ఘనంగా నిర్వహించారు. కొణిదెల నాగబాబు, కేఎస్ రవి కుమార్, వీఎన్ ఆదిత్య, మెహర్ రమేష్, సాయి రాజేష్, ఎస్‌కేఎన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సందీప్ మాట్లాడుతూ.. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో అందరికీ పరిచయం అయ్యాను. ఈ కొత్త సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన నాగబాబుకి ధన్యవాదాలు. 'వేట' అనేది చిరంజీవి సినిమా టైటిల్.  ఇది ఓ గ్రామీణ కథ. ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని తెలిపారు. కాగా ఎస్ఆర్‌డీ ప్రొడక్షన్స్, ఈటీవీ విన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ సంగీతం అందిస్తున్నారు.




## పిల్లితో మొదలైన మిస్టరీ.. 'హతః' టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి పెంచిన కిరణ్ అబ్బవరం!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దాదాపు 50 మంది కొత్తవాళ్లతో తెరకెక్కిన విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ' తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన కిరణ్.. ఇప్పుడు తన బ్యానర్ నుంచి రెండో ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. ఈ కొత్త సినిమాకు 'హతః' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'హతః' టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను మేకర్స్ చాలా విభిన్నంగా రూపొందించారు. వీడియో ప్రారంభంలో ఒక చీకటి వాతావరణం కనిపించగా.. ఆ తర్వాత కెమెరా ఒక డార్క్ బాక్స్ వైపు జూమ్ అవుతుంది. ఆ బాక్స్‌లో ఒక పిల్లి కనిపిస్తుంది. చివర్లో 'హతః' అనే టైటిల్‌ను రివీల్ చేశారు. అయితే అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. "×ర్ ష్ట్రవ ఏ్ఫ ఖశ్రీఅజవ శీతీ.." అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. పిల్లి బతికే ఉందా? లేదా? అనే ప్రశ్నతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు. సినిమా కథ, జానర్, పాత్రలు వంటి విషయాలను ప్రస్తుతానికి పూర్తిగా రహస్యంగా ఉంచారు. 'హతః' గురించి మేకర్స్ చెబుతున్న మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని తరహా కథతో ఈ సినిమా రూపొందుతోందట. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, కొత్త జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌తో పాటు గ్లింప్స్, క్యాప్షన్‌లోనూ మిస్టరీని కొనసాగించడంతో అసలు సినిమా ఏ జానర్‌కు చెందింది? కథ ఏంటి? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఒక్క పిల్లిని ప్రధానంగా చూపిస్తూ టైటిల్‌ను ప్రకటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. 'తిమ్మరాజుపల్లి టీవీ' తర్వాత కిరణ్ అబ్బవరం నిర్మాణంలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది.

# ఒక్క కథ కూడా ఎక్జయిటింగ్‌గా అనిపించలేదు.. రోమాంచకం బ్యూటీ అనంతిక సనిల్ కుమార్

టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో వస్తోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ రోమాంచకం. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. వేణుగోపాల్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో అనంతిక సనిల్ కుమార్, సుమంత్ ప్రభాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా అనంతిక సనిల్ కుమార్ ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.

రోమాంచకం సినిమా గురించి మాట్లాడుతూ.. 8 వసంతాలు తర్వాత నేను చాలా కథలు విన్నా. కానీ వాటిలో ఏవీ కూడా ఎక్జయిటింగ్‌గా అనిపించలేదు. అప్పుడే రోమాంచకం స్టోరీ నా దగ్గరకు వచ్చింది. ఇలాంటి స్క్రిప్ట్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నా. ఈ సినిమాలో సాదాసీదాగా కనిపించే అమ్మాయిగా నటించా. యూత్‌కు రోమాంచకం కనెక్ట్ అవుతుంది. ఈ సినిమాలో ప్రేమతోపాటు కామెడీ, సస్పెన్స్ ఎలిమెంట్స్ ఉంటాయంది.

నేటి యువత జీవితాల్లో చోటుచేసుకుంటున్న సమకాలీన అంశాలను రోమాంచకరం ప్రతిబింబిస్తుంది. మా సినిమాను ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా వీక్షించవచ్చు. నాతో పోలిస్తే సుమంత్ ప్రభాస్ ఈ మూవీ కోసం చాలా వర్క్ షాప్స్‌లో పాల్గొన్నారు. ఆయన పాత్ర ఎంతో ఉత్సాహభరితంగా ఉంటుంది. మా మధ్య డైలాగ్స్ చాలా సహజంగా ఎక్కడా సాగదీసినట్టుగా అనిపించకుండా సాగుతాయని చెప్పుకొచ్చింది.



Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367